# నినాదం

నిఖార్సైన జర్నలిజం


శనివారం 7 ఫిబ్రవరి 2026 | సంపుటి: 22 | సంచిక: 134 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు

**నగర అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల మార్పును చాటిచెప్పిన క్రెడాయ్ ప్రాపర్టీ షో 2026**

క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2026 హైటెక్ సిటీలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఫిబ్రవరి 6, 2026న అధికారికంగా ప్రారంభమైంది. 'పర్మిలెంట్ హో జావో' (శాశ్వత నివాసిగా మారిపోండి) అనే నినాదంతో మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.



3

## స్టేట్ ఫోర్సు దూకుడు..

# బియ్యం స్మగ్లర్లతో చెడుగుడు

పక్కనున్నోడు పడుకుంటే..ఎక్కడినుండో వచ్చినోడు ఎగిరెగిరి దూకిన చందంగా మారింది జగిత్యాల జిల్లా సివిల్ సప్లై శాఖ తీరు. జగిత్యాల దాని పరిసర జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో సాగుతున్న రేషన్ అక్రమ రవాణాపై నినాదం దినపత్రిక కొద్దిరోజులుగా చిన్నపాటి యుద్ధమే సాగిస్తోంది.స్థానిక సంబంధిత అధికారులెవరూ దీనిని ఏమాత్రం పట్టించుకోవటంలేదనే ఆరోపణా వ్యక్తమవుతోంది. పై అంశానికి పూర్తిగా అద్దంపట్టే ఘటనలు గతంలో అనేకమున్నా తాజాగా మరిన్ని వెలుగు చూసాయి.కారణమేమోగానీ ఇటీవలి కాలంలో బియ్యందొంగల ప్రతీ పట్టివేత క్రెడిట్ స్టేట్ సివిల్ టాస్క్ ఫోర్స్ ఖాతా లోనేపడుతోంది.

- మెట్ పల్లి,ఫిబ్రవరి 6 (నినాదం)



చొప్పదండిలో స్వాధీనపర్చుకున్న డంపు

### రేషన్ దొంగలపై సివిల్ టాస్క్ ఫోర్స్ దాడులు

**పలువురి పట్టివేత, పెద్ద ఎత్తున రైస్ స్వాధీనం**

**నినాదం వరుసకథనాలతో కదలిక**

**మూడాఫ్ లో జిల్లా సివిల్ సప్లై అధికారులు**



**కొంపముంచిన ఎన్నికల పోటీ ...!**

జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో ఓ డీలర్ ను అడ్డుపెట్టుకుని అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని స్టేట్ సివిల్ టాస్క్ ఫోర్స్ బృందం గురువారం చాకచక్యంగా పట్టుకున్నారు. అయితే స్థానికంగా కౌన్సిలర్ గా బరిలో ఉన్న ఈ డీలర్ ను ప్రత్యర్థి పోటీదారుడైన మరో డీలరే పట్టించాడని స్థానికంగా వినిపిస్తోంది. కాగా సదరు ఆపరేషన్ ముగించుకుని కరీంనగర్ కు వస్తున్న తిరుగుప్రయాణం లోనూ కరీంనగర్ జిల్లా చొప్పదండిలో బియ్యం మరో డంపును ఇదే టిం స్వాధీనం చేసుకున్నారు. ఈ టాస్కులో భాగంగా మొత్తం 55 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకుని స్థానిక సంబంధిత శాఖకు అప్పగించారు.

**నిల్వల వివరాలు ఎవరు ఎవరికి అప్పగించాలి..!**

పక్కనే ఉండి ఆపకపోగా వివరాలడిగిన విలేకరులకు వాటి వివరాలు తెలిపేందుకు కూడా లోకల్ సార్లు ఇష్టపడటం లేదు. పైగా ఆ స్టేట్ టీం తమకు చెప్పకుండా వచ్చారంటూ విలేకరులకు డొంకతిరుగుడు సమాధానమిచ్చారు. వందలాది కిలోమీటర్ల దూరంనుండి వచ్చిన స్టేట్ ఫోర్స్ బృందానికి దొరుకుతున్న రేషన్ అక్రమ నిల్వలు పక్కనే ఉన్న వీరికిమాత్రం ఎందుకు కనిపించటంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. సొంత శాఖ ప్రక్షాళణే ఈ సమస్యకు అంతిమ పరిష్కారమని వారు అభిప్రాయపడుతున్నారు. దాడుల్లో సివిల్ ఓఎస్డీ శ్రీధర్ రెడ్డి,డీఎస్పీ శేఖర్ రెడ్డి,ఏఎస్ఓ సుదర్శన్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్స్ క్రాంతి,శంకర్ పాల్గొన్నారు.



రంగు రంగుల కండువాల

## 'సొల్లు పురాణం' నమ్మొద్దు!

**పదేళ్లు పాలించి 'పట్టా' ఇవ్వని దొరలు.. ఇప్పుడు ఓట్ల కోసం వస్తారా?**

**అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే..**

**ప్రతిపక్షాల మాయమాటలపై మంత్రి పొంగులేటి నిప్పులు**



### గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి నాది!

**ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి**

2

**పాల్వంచ, ఫిబ్రవరి 6 (నినాదం):** "ఎన్నికలు రాగానే చుట్టాల్లా వస్తారు.. రంగు రంగుల కండువాలు మార్చి మాయమాటలు చెబుతారు.. పదేళ్లు అధికారంలో ఉండి పేద ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వాలన్న జ్ఞానం లేని ఆ 'దొర'లు, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" ...మిగతా 2లో

## తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే ధ్యేయం



- ఆదరిస్తే మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తాం
- నిజామాబాద్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కానిస్టేబుళ్లు సౌమ్య, ప్రమోద్ కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కుల అందజేత
- డ్వాక్రా సంఘాలకు రూ. 200 కోట్ల రుణాలు పంపిణీ
- రూ.700 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- నిజామాబాద్ జిల్లాపై వరాల జల్లు కురిపించిన సీ.ఎం

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం)**

అన్ని కులాలు, అన్ని మతాల వారికి సమ ప్రాధాన్యతనిస్తూ, తెలంగాణాను అన్ని రంగాలలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వాన్ని ఆదరిస్తే మరింతగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. అధికారం చేపట్టిన రెండేళ్ళ కాలంలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా కొలువుల జాతరను కొనసాగించామని గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం బర్ధీపూర్ శివారులో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులతో కలిసి ముఖ్యమంత్రి సాయంత్రం 4.00 గంటల సమయానికి బర్ధీపూర్ చేరుకోగా, హెలిప్యాడ్ వద్ద ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, ...మిగతా 2లో

**మేయర్ పీఠం అప్పగిస్తే వరదలా**

## నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది



2

**బీఆర్ఎస్ పాలనలో దోపిడీలు, కబ్జాలు తప్ప ప్రజలకు చేసిందేమిటి**

**కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్**

**కాంగ్రెస్ తోనే పట్టణ ప్రాంతాల**

# సమగ్రాభివృద్ధి



- కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రూపురేఖల్ని మార్చి చూపిస్తాం
- అభివృద్ధి, సంక్షేమం, సాధికారత మాటల్లో కాదు... చేతల్లో చేసి చూపిస్తున్నాం
- మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

2

రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

- హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నినాదం)




# తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి**

షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, ఇతర ప్రజాప్రతినిధులు సీఎంకు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.

తెలంగాణ యూనివర్సిటీలో రూ. 20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణ పనులకు సీ.ఎం శంకుస్థాపన చేశారు. అలాగే, ఎడపల్లి మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఇందల్వాయి లో సిబ్బంది నివాస గృహాలు (స్టాఫ్ క్వార్టర్స్), అదనపు సౌకర్యాల నిర్మాణానికి సంబంధించిన పనులకు, రూ.600 కోట్లతో ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాలు, తెలంగాణ యూనివర్సిటీలో రూ. 1.36 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, రూ.43 కోట్లతో ఆడిటోరియం, పరిపాలనా భవనం (అడ్మిన్ బిల్డింగ్), సీఎస్ఈ భవనం విస్తరణకు సంబంధించిన పనులకు, రూ. 21 కోట్లతో రోడ్ల నిర్మాణం, విస్తరణ తదితర పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా తెలంగాణ యూనివర్సిటీలో రూ. 18 కోట్లను వెచ్చిస్తూ నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ కు ప్రారంభోత్సవం చేశారు. 1614 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ. 200 కోట్ల విలువ చేసే చెక్కును పంపిణీ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య, సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను సీ.ఎం రేవంత్ రెడ్డి తన చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ప్రత్యేకతలు కలిగిన నిజామాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానమని అన్నారు. నిజామాబాద్ గడ్డ మీద నుండే ప్రఖ్యాత దాశరథి నా తెలంగాణ కోటి రతనాల వీణ అని నినదించారని గుర్తు చేశారు. ఇదే జిల్లా నుండి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు వంటి నిజాయితీ కలిగిన మచ్చ లేని నాయకులు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలు, కేంద్రంలో 12 సంవత్సరాలుగా అధికారంలో కొనసాగిన గత పాలకులు నిజామాబాద్ జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని సీ.ఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. అందుకే 1931 సంవత్సరంలోనే నిజామాబాద్ మున్సిపాలిటీగా ఏర్పాటైనప్పటికీ, స్మార్ట్ సిటీగా గుర్తింపు దక్కలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయమై స్థానిక పార్లమెంటు సభ్యుడు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని ఆదరిస్తే




నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాలలో ప్రగతి బాట పట్టిస్తామని సీ.ఎం స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ జిల్లాకు చెందిన దివంగత నేత డి.శ్రీనివాస్ పీ.సీ.సీ అధ్యక్షుడిగా, వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎల్పీ నేతగా ఉంటూ తమ పార్టీని రెండు పర్యాయాలు వరుసగా అధికారంలోకి తెచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం మహేష్ కుమార్ గౌడ్ సారథ్యం, తన నాయకత్వంలో రానున్న 2029 ఎన్నికల్లోనూ ప్రజా ప్రభుత్వమే వరుసగా అధికారంకి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్ సహా, ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. గత రెండేళ్ళ కాలంలోనే ఉమ్మడి జిల్లాలోని మున్సిపల్ పట్టణాల అభివృద్ధి కోసం రూ.1045 కోట్ల నిధులను కేటాయించామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నగరాలు, మున్సిపల్ పట్టణాలకు 17,400 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశామని సీ.ఎం వెల్లడించారు. అయితే తమ ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే భయంతో మెజారిటీ బల్దియాలలో మేయర్లు, చైర్మన్లుగా కొనసాగిన ప్రతిపక్ష పార్టీల వారు ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టకుండా ప్రగతిని అడ్డుకున్నారని ఆక్షేపించారు. ఇప్పుడు ప్రజలకు మంచి అవకాశం వచ్చిందని, మున్సిపల్ ఎన్నికలలో ప్రజా ప్రభుత్వాన్ని ఆదరిస్తే పట్టణాలు, నగరాలను మరింతగా అభివృద్ధి చేసేందుకు నూటికి నూరు శాతం ప్రభుత్వం కంకణబద్ధమై కృషి చేస్తుందని సీ.ఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పించారు. నిజామాబాద్ జిల్లాకు ఎయిర్ పోర్ట్ తెస్తామని, ప్రాణహిత-చేవెళ్ళ 21(ఎ) ప్యాకేజీ పనులను పూర్తి చేయించి 2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వసతి కల్పిస్తూ ప్రభుత్వం ఆర్టీసీ సంస్థకు రూ. 9వేల కోట్లు చెల్లించిందని, మహిళా సంఘాలకు వెయ్యి అద్దె బస్సులు అందించామని గుర్తు చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఉచిత విద్యుత్, రాయితీపై రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 3.17 కోట్ల మందికి ప్రతీ నెల సన్న బియ్యం పంపిణీ, రైతులకు మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు 500 చొప్పున బోనస్ తదితర వాటిని అమలు చేస్తున్నామని అన్నారు. ఇదివరకు జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే రైతులు పంటలు పండిస్తూ ఆత్మగౌరవంతో జీవనాలు వెళ్లదీస్తున్నారని అన్నారు.

తనపై ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్ని లేనిపోని విమర్శలు చేసినా పట్టించుకోనని, అన్ని కులాలు, మతాలను సమన్వయము చేస్తూ తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి పరంగా నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే ప్రధాన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. బహిరంగ సభలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు తాహెర్ బిన్ హందాన్, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీలు ఆకుల లలిత, ఆరికెల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

## డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: 09.04.2022 | డిమాండ్ నోటీసు తేది: 05.01.2026 |
|---|---|---|
| **(1) మోతె మల్లయ్య, తండ్రి మోతె మైసయ్య,** వయస్సు: 31 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: **చిరునామా-1:** ఇంటి నెం. 13-1, బుడిగ జంగాల కాలనీ, ఆలేర్ (గ్రా॥ & మం॥), యాదాద్రి-భువనగిరి జిల్లా-508101, **చిరునామా-2:** నివాసం: ఇంటి నెం. 28-228/12, వార్డ్ నెం. 7, గోపాల్ వాడ, మంచిర్యాల, ఆదిలాబాద్-504208, బి/ఓ. "జయ్ రాజ్ స్టీల్ & హెయిర్ ఎంటర్‌ప్రైజెస్" యొక్క యజమాని, నెం. పైన తెలిపిన నివాస చిరునామా-2 వలె, 9000171697. **(2) మోతె నర్సమ్మ, భర్త మోతె మైసయ్య,** వయస్సు: 52 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: | రావలసిన బకాయి మొత్తం రూ. 26,97,656/- | రుణము మొత్తం రూ. 12,00,000/- |

ఇంటి నెం. 13-1 (లేదా) 14-297/8, బుడగ జంగాల కాలనీ, బి జె కాలనీ, ఆలేర్ (గ్రా॥ & మం॥), యాదాద్రి-భువనగిరి జిల్లా-508101, బి/ఓ. "స్టీల్ & హెయిర్ బిజినెస్ యొక్క యజమాని, పైన తెలిపిన నివాస చిరునామా వలె, 6303316202. **(3) మోతె పద్మ, భర్త మోతె మల్లయ్య,** వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, **చిరునామా-1:** నివాసం: ఇంటి నెం. 28-228/12, గోపాల్ వాడ, మంచిర్యాల, ఆదిలాబాద్-504208, **చిరునామా-2:** ఇంటి నెం. 13-1, బుడిగ జంగాల కాలనీ, ఆలేర్ (గ్రా॥ & మం॥), యాదాద్రి-భువనగిరి జిల్లా-508101, బి/ఓ. "స్టీల్ & హెయిర్ బిజినెస్ యొక్క యజమాని, 6305231295. **(4) మోతె కనకయ్య, తండ్రి మోతె వెంకటయ్య @అలియాస్ మోతె యెంక నర్సు,** వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 13-16, బుడిగ జంగాల కాలనీ, బి.జె. కాలనీ, ఆలేర్ (గ్రా॥ & మం॥), యాదాద్రి-భువనగిరి జిల్లా-508101, బి/ఓ. "హెయిర్ & స్టీల్ బిజినెస్ యొక్క యజమాని, 9110365609, 8332996442

**....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు**

**BHONGTF2102180001 - స్థిరాస్తి యొక్క వివరణ:** యాదాద్రి-భువనగిరి జిల్లా, ఆలేర్ మం॥, ఆలేర్ గ్రా॥ మరియు మున్సిపాలిటీ, బ్లాక్ నెం. 14, గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 806 లో మొత్తం 150 చ॥గ॥లు లేదా 125.4 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 17/ఉత్తర భాగము, 17/తూర్పు భాగము మరియు 13/పడమటి భాగములలో గల ఇంటి నెం. 14-2982/23 యావదాస్తి. **50 చ॥గ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 17/ఉత్తర భాగము కొరకు సరిహద్దులు: ఉత్తరం:** 15'00 వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 17/దక్షిణ భాగము, **తూర్పు:** ప్లాట్ నెం. 17/తూర్పు భాగము, **పడమర:** అలెటు చంద్రయ్య & మల్లేశల యొక్క ప్లాటు. **50 చ॥గ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 17/తూర్పు భాగము కొరకు సరిహద్దులు: ఉత్తరం:** 15'00 వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్రతిపాదిత 15'00 వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 18, **పడమర:** ప్లాట్ నెం. 17/ఉత్తర భాగము & 17/దక్షిణ భాగము. **50 చ॥గ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 13/పడమటి భాగము కొరకు సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 8, **దక్షిణం:** 15'00 వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 13/తూర్పు భాగము, **పడమర:** ప్లాట్ నెం. 12.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 06.02.2026 అధీకృత అధికారి
ప్రదేశం: యాదాద్రి-భువనగిరి & ఆదిలాబాద్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



# దివ్య-శక్తి లిమిటెడ్

కార్పొరేట్ ఐడెంటిటీ నెం. L99999TG1991PLC012764
రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం. 1-301 నుండి 304, దివ్యశక్తి కాంప్లెక్స్, 7-1-58, అమీర్‌పేట్, హైదరాబాద్-500016.
టెలి 91 40 23730240, ఫ్యాక్స్: 91 40 23730013, ఇ-మెయిల్ ఐడి: info@divyashakti.com, వెబ్‌సైట్: www.divyashakti.com

**31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ఆడిట్‌కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాల సారాంశం**

(రూ. లక్షలలో ఒక్కొక్క షేర్ డేటా మినహాయించి)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 31.12.2025 ఆడిట్‌కానివి | 30.09.2025 ఆడిట్‌అయినవి | 31.12.2024 ఆడిట్‌కానివి | తొమ్మిది నెలల ముగింపు 31.12.2025 ఆడిట్‌కానివి | 31.12.2024 ఆడిట్‌కానివి | సంవత్సరపు ముగింపు 31.03.2025 ఆడిట్‌అయినవి |
|---|---|---|---|---|---|---|---|
| 1 | నిర్వహణల నుండి మొత్తం ఆదాయం | 449.49 | 673.87 | 1891.52 | 2604.49 | 4560.42 | 6387.22 |
| 2 | ప్రస్తుత కాలమునకు నికర లాభం / (నష్టం) (పన్ను, మినహాయించబడిన మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ ముందు#) | 10.00 | (0.72) | 176.87 | 124.33 | 268.04 | 338.96 |
| 3 | ప్రస్తుత కాలమునకు నికర లాభం / (నష్టం) పన్నుకు ముందు (మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్#) | 10.00 | (0.72) | 176.87 | 124.33 | 268.04 | 338.96 |
| 4 | ప్రస్తుత కాలమునకు నికర లాభం / (నష్టం) పన్ను తరువాత (మినహాయించబడిన మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత#) | 11.29 | (8.34) | 125.18 | 97.46 | 206.35 | 253.59 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | 11.29 | (8.34) | 125.18 | 97.46 | 206.35 | 255.89 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 1026.89 | 1026.89 | 1026.89 | 1026.89 | 1026.89 | 1026.89 |
| 7 | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు కలుపకుండా) క్రితం సంవత్సరము ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా | 11285.10 | 11479.20 | 11343.48 | 11285.10 | 11343.48 | 11393.02 |
| 8 | నికర విలువ | 12,311.99 | 12,506.09 | 12,370.37 | 12,311.99 | 12,370.37 | 12,419.91 |
| 9 | డెట్ ఈక్విటీ రేషియో | 0.008 | 0.003 | 0.011 | 0.008 | 0.011 | 0.010 |
| 10 | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-ల చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగుతూ మరియు నిలిపివేసిన వరకు) | | | | | | |
| | 1. బేసిక్ | 0.11 | (0.08) | 1.22 | 0.95 | 2.01 | 2.47 |
| | 2. డైల్యూటెడ్ | 0.11 | (0.08) | 1.22 | 0.95 | 2.01 | 2.47 |
| 11 | డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో (DSCR) | 0.41 | 1.09 | 1.80 | 1.77 | 3.24 | 2.86 |
| 12 | ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో (ISCR) | 26.81 | 27.82 | 112.74 | 36.86 | 47.45 | 39.51 |

గమనికలు:

1) పైన తెలిపిన ఏకీకృత ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి మరియు తేది: 06.02.2026న నిర్వహించిన కంపెనీ యొక్క బోర్డ్ డైరెక్టర్ల సమావేశములో ఆమోదించడమైనది.
2) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద తేది: 31.12.2025తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక సారాంశమును స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. తేది: 31.12.2025తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా లిస్ట్ అయిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో మరియు లిస్ట్ చేయబడిన సంస్థ వెబ్‌సైట్ **(www.bseindia.com)** మరియు కంపెనీ వెబ్‌సైట్ **www.divyashakti.com** నందు లభ్యమగును.
3) అకౌంటింగ్ పాలసీలలో చేసిన మార్పుల కారణంగా నికర లాభం/నష్టం, మొత్తము సమగ్ర ఆదాయం లేదా ఇతర సంబంధిత ఆర్థిక ఐటమ్స్ యొక్క ప్రభావమును గమనిస్తూ మీకు వెల్లడించడమైనది.
4) Ind-AS Rules / AS Rules ప్రకారం # - మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌ను లాభాలు మరియు నష్టాల పట్టికలో ఏవైతే వర్తించునో వాటి ప్రకారం సర్దుబాటు చేయడమైనది.

దివ్యశక్తి లిమిటెడ్ కొరకు
సం/- (ఎన్. హరిహర ప్రసాద్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00354715

తేది: 06.02.2026
ప్రదేశము: హైదరాబాద్


# మేయర్ పీఠం అప్పగిస్తే వరదలా నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది

**కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పులెత్తుకు పోయే దొంగ, ఆయనను ఎవరూ నమ్మడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ శుక్రవారం రోజున ఎన్నికల సభలో కేంద్ర మంత్రి సంజయ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ, ఇది నామాట కాదు. రేవంత్ రెడ్డే చెప్పారు. 'నాకు బజార్ల అప్పు పుట్టడం లేదు. నన్ను ఎవరూ నమ్మడం లేదు. ఢిల్లీకి పోతే చెప్పులు ఎత్తుకుపోయే దొంగలా చూస్తున్నారు' అని ఆయనే చెప్పారు. మరి అట్లాంటి చెప్పుల దొంగకు మున్సిపల్ ఎన్నికల్లో ఎందుకు ఓట్లేయాలి? బజార్ల అప్పు కూడా పుట్టని వ్యక్తిని నమ్ముకుని ఏం లాభం నిధులు ఎక్కడి నుండి తీసుకొచ్చి అభివృద్ధి చేస్తారు?''అని ప్రశ్నించారు. ఓట్ల కోసం వచ్చు కాంగ్రెస్ నేతలను 6 గ్యారంటీలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేతలు వస్తే 10 ఏళ్ల పాలనలో ప్రజలను దోచుకుతిన్నారు. ఎందుకు ఓటేయాలంటూ ప్రశ్నించాలని కోరారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుర్సెడ్, గోపాల్ పూర్, సప్తగిరి కాలనీ ఉస్మానీ అసోసియేట్స్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 4, 5, 44, 45, 13వ డివిజన్ల బీజేపీ అభ్యర్థులు భూపతి రవీందర్, చింతెం హారిక, బండి తార, గడప విజయలక్ష్మి, రెడ్డవేణ లావణ్యలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో బండి సంజయ్ ప్రసంగిస్తూ సీఎంతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై ధ్వజమెత్తారు..బీఆర్ఎసోళ్లు 10 ఏళ్లలో చేసిందేమీ లేదు. కబ్జాలు, దోపిడీలు చేసి జైలుకు పోయారు. ఇప్పుడొచ్చి ఓట్లు అడుగుతుంటే వేద్దామా, మళ్లీ గెలిస్తే నిధులు ఎక్కడి నుండి తీసుకొస్తారు. కేంద్రం నిధులిచ్చినా దారి మళ్లించి దోచుకోకుండా ఉంటారా...ఆలోచించండి.అన్నారు. బండి సంజయ్ ఏం తీసుకొచ్చారు? మేమే కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చామని మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతున్నారు. నేనడుగుతున్నా...మోదీకి కమలాకర్, వినోద్ కుమార్ తెలుసా

కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే. కరీంనగర్ కు రూ.1500 కోట్ల నిధులు మోదీ ఇచ్చారు. ఈ మధ్య ఢిల్లీ పోయినప్పుడు మోదీ నాతో చెప్పారు 'బండి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేసి గెలిపించమను. మరిన్ని నిధులు ఇస్తా. అభివృద్ధి చేస్తా''అని అన్నారు. కరీంనగర్ కు మేయర్ పీఠంవ అప్పగిస్తే వరదలా నిధులను తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా.

పొరపాటున కాంగ్రెస్ కు ఓట్లేసి గెలిపిస్తే ఇంటి పన్నులు పెంచుతారు. నల్లా ఛార్జీలు పెంచుతారు. కరెంట్ ఛార్జీల పెంపు ఖాయం. అదే బీజేపీకి ఓట్లేస్తే మున్సిపాలిటీల్లో ఏ ఒక్క పన్ను పెంచకుండా కేంద్రం నుండే నిధులు తీసుకొచ్చి కరీంనగర్ కు మరింత అభివృద్ధి చేస్తా. మొన్ననే కేంద్రం కరీంనగర్ కార్పొరేషన్ కు రూ.50 కోట్లు ఇచ్చింది. ఇంటింటికీ నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో కేంద్రం నుండి రూ.134 కోట్లు తీసుకొచ్చిన. ఆ డబ్బులతో కరీంనగర్ ను మరింత అభివృద్ధి చేస్తా. అన్నారు.




## రేవంత్ అభ్యర్థనకు హైకోర్టు తిరస్కరణ

హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది. - హైదరాబాద్ (నినాదం)




## తెలంగాణలో పవన్ ప్రచారం రద్దు

తెలంగాణలో జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది.. ఆదివారం నల్గొండలో బీజేపీ తరపున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని ముందే ప్రకటించింది తెలంగాణ బీజేపీ.. అయితే, తాజాగా పవన్ పర్యటన రద్దు అయినట్టు వెల్లడించింది. - అమరావతి, (నినాదం)



## టిటిడి ఈవోగా ముద్దాడ రవిచంద్ర

తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. - తిరుమల (నినాదం)

# కాంగ్రెస్‌తోనే పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి

చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని తాండూర్, వికారాబాద్, చేవెళ్ల మున్సిపాలిటీల్లో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రూపు రేఖలను మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వివరించారు. పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతో ప్రణాళికాబద్ధంగా అడుగు ముందుకేస్తోందన్నారు. ఓవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూనే.... మరోవైపు అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చుతామని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. రైతులు, మహిళలు, యువత... ఇలా అన్ని వర్గాల సంక్షేమం, సాధికారతను మాటల్లో కాకుండా చేతల్లో



చేసి చూపిస్తున్నామన్నారు. ఇప్పటికే 70వేలకు పైగా ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేశామన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్లు ఇచ్చి 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం చేశామన్నారు. నేటి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తెలంగాణ యువతను తీర్చిదిద్దే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి వారిని అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చి దిద్దుతున్నామన్నారు. అన్ని రంగాల్లోనూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తెలంగాణను తీర్చి దిద్దుతుంటే... కొందరు ఓర్వలేక తమ స్వార్థ రాజకీయాల కోసం, ఈ ఎన్నికల్లో తమ ఉనికిని కాపాడుకునేందుకే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. అంతకు ముందు పరిగిలో శనివారం నిర్వహించనున్న 'ప్రజా పాలన – ప్రగతి బాట' బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి, ధారాసింగ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి నాది!

## ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి

## బీఆర్ఎస్ పాలనపై ధ్వజం.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ

**ఖమ్మం, ప్రతినిధి, ఫిబ్రవరి 6(నినాదం)**

"గత పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే కనీస జ్ఞానం కూడా ఆనాటి 'దొర'కు లేకపోయింది. కానీ మా ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. మీరు అభ్యర్థులను గెలిపించండి.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటాను" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీలోని 1,21,19,18,31,32,17,14,16వ వార్డుల్లో ఆయన విస్తృతంగా రోడ్ షో నిర్వహించారు.

**మాయ మాటలు నమ్మొద్దు..**

రెడ్డిపల్లి (1వ వార్డు) నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షో ముత్తగూడెం, గొల్లగూడెం, బారుగూడెం మీదుగా ఏదులాపురం, మద్దులపల్లి, తెల్దారుపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే రంగు రంగుల కండువాలు వేసుకుని మాయ మాటలు చెప్పేందుకు వస్తారు. గతంలో 'వరి వేస్తే ఉరి' అని రైతులను భయపెట్టిన వారు నేడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటోందని



గుర్తు చేశారు.

**సొంతింటి కల నెరవేరుస్తాం..**

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీలో మొదటి విడత కింద ఇప్పటికే 587 ఇళ్లు మంజూరు చేశామని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రెండో విడత జాబితాను విడుదల చేస్తామని ప్రకటించారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు స్థలాలు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు.

**హోరెత్తిన రోడ్ షో..**

మంత్రి పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు హారతులతో స్వాగతం పలకగా, పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి, నినాదాలతో హోరెత్తించారు. ఆయా వార్డుల అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగు రంగుల కండువాల 'సొల్లు పురాణం' నమ్మొద్దు!

**మొదటి పేజీ తరువాయి**

అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్వంచలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యర్థుల వైఫల్యాలను ఎండగడుతూ వ్యాఖ్యలు చేశారు.

**కత్తి ఒకరికిచ్చి.. యుద్ధం చేయమంటే కుదురుతుందా?**

"రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రిగా మీ శీనన్న మీ వారు. కత్తి ఒకరి చేతికి ఇచ్చి, యుద్ధం నన్ను చేయమంటే నేను చేయలేను. ప్రభుత్వం మనదైనప్పుడే అభివృద్ధి సాధ్యం. ఓట్ల కోసం వచ్చే రకరకాల వ్యక్తుల 'సొల్లు పురాణం' నమ్మకండి. అధికారం లేని వారికి ఓటేస్తే అభివృద్ధి కుంటుపడుతుంది. హస్తం గుర్తును గెలిపిస్తేనే మీ సమస్యలు తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను.

**పదేళ్ల అన్యాయానికి చరమగీతం పాడుదాం**

"పదేళ్లుగా నా పేద చెల్లెమ్మలు ఇందిరమ్మ ఇళ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశారు. ఆనాడు పట్టించుకోని వారు, నేడు మీ ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన బ్రిడ్జిలు, అస్తవ్యస్తమైన రోడ్లే వారి అసమర్థతకు సాక్ష్యం. సర్వే నంబర్ 727 భూ సమస్యను ఏళ్ల తరబడి ఎందుకు గాలికొదిలేశారు? మీ ఇంటి పెద్ద కొడుకుగా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, సాగులో ఉన్న ప్రతి నిరుపేదకు పట్టా ఇచ్చే బాధ్యత నాది."

**మాయ మాటలకి కాలం చెల్లింది**

"రంగులు మార్చే నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. 25 ఏళ్లుగా ఎన్నికల్లేక వెనుకబడ్డ పాల్వంచకు నిధుల ప్రవాహం రావాలన్నా, ఇళ్ల పట్టాలు అందాలన్నా కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షమైన సీపీఎం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.



## మధిర బార్ అసోసియేషన్ మద్దతు కోరిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు



**మధిర, ఫిబ్రవరి 6 (నినాదం):** మధిర మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజు మధిర బార్ అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండబాల కోటేశ్వరరావు, మధిర మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర టిడిపి నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మధిర బార్ అసోసియేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో స్నేహపూర్వకంగా సమావేశమై, మున్సిపాలిటీ ఎన్నికలపై, ప్రజాస్వామ్య విలువలపై, మరియు న్యాయవాదుల పాత్ర పై చర్చించారు. న్యాయవాదులు ప్రజల హక్కుల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నారని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజాస్వామ్య బలోపేతానికి అందరూ సహకరించాలని వారు పిలుపునిచ్చారు. మధిర బార్ అసోసియేషన్ సభ్యులు ఈ సమావేశానికి హాజరై నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్యాల రమణ, రంగా హనుమంతరావు, కర్నాటి రామారావు, కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వాసంశెట్టి కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, తుములూరి కృష్ణారావు, బిల్డింగ్ చైర్మన్ కట్టా పూర్ణచంద్రరావు, చావలి రామరాజు, పల్లపోతుల కృష్ణారావు, నంబూరి జనార్దన్ రావు, కావూరి రమేష్, నెల్లూరి రవి, గంధం శ్రీనివాస్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామికి వెండి గంట బహుకరణ



**మధిర, ఫిబ్రవరి 6 (నినాదం):** మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు ఉన్న సుబ్రహ్మణ్య స్వామికి మధిర పట్టణానికి చెందిన గుగ్గిలం రంగనాయకులు వారి ధర్మపత్ని రాజేశ్వరి కుమారుడు నరేంద్ర, కోడలు రమ్యకృష్ణ, మనవరాళ్లు మన్విత, రమ, వేదశ్రీ గార్ల ఆర్థిక సహకారంతో 150 గ్రాముల వెండి గంటను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులు శేషాచార్యులు, దేవాలయం అధ్యక్షులు పల్లబోతు ప్రసాదరావు, దాచేపల్లి రాము, నేరెళ్ల శ్రీనివాసరావు, వేములపల్లి మల్లికార్జునరావు, కేతేపల్లి సురేష్, పల్లబోతు నరసింహారావు, చలువది రమేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల ప్రకారం నడుచుకోవాలి

**పిఓ, ఏపిఓ శిక్షణ తరగతులలో మున్సిపల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శ్యామ్ ప్రసాద్ లాల్**



**మహబూబాబాద్ ఫిబ్రవరి 06 (నినాదం):** శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల మైక్రో అబ్జర్వర్, పిఓలు, ఏపీవోలకు శిక్షణ తరగతులు జరిగాయి,ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఐఏఎస్ హాజరై ఎన్నికల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, విధులపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐదు మున్సిపల్ పరిధిలో జరిగే ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్క ఉద్యోగి పక్కాగా ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలు రూల్ ప్రకారం నడుచుకోవాలని, ప్రతి ప్రశ్నకు ఎన్నికల బుక్ లో సమాధానాలు ఉంటాయని తెలిపారు. ఎలాంటి సందేహాలు వచ్చిన మాస్టర్ ట్రైనర్స్ పై అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సమన్వయంతో కలిసి పనిచేసి ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, మాస్టర్ ట్రైనర్స్ రాములు, ప్రవీణ్, దాశరధి శ్రీధర్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# బౌరపూర్ జాతర ఘనంగా నిర్వహించాలి

**ఫిబ్రవరి 14 నుంచి మూడు రోజుల పాటు బౌరపూర్ జాతర**

**జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

**భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు**

**నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 6 (నినాదం):** నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల దట్టమైన అటవీ లోతట్టు ప్రాంతంలో ప్రకృతి ఒడిలో మధ్య వెలిసిన లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ గ్రామపంచాయతీ బౌరాపూర్ వద్ద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చెంచుల ఆరాధ్య దైవమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి జరిగే కళ్యాణ మహోత్సవం, చెంచు జాతర ఏర్పాటు పై వివిధ శాఖల అధికారులు, చెంచు పెద్దల జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర, తో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. చెంచు గిరిజనుల సాంప్రదాయ బద్ధంగా ప్రతి సంవత్సరం నిర్వహించే బౌరాపూర్ జాతరను ఈ ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు ఆధ్యాత్మికంగా, దైవికంగా, అన్ని నిబంధనలు పాటిస్తూ ఎక్కడా ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న జాతర రథోత్సవం సందర్భంగా ఆదివాసీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివాసీ పూజారులతో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా జాతర ప్రాంగణం అంతటా తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సరఫరా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య సిబ్బందితో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.

జాతరకు వచ్చే చెంచు ప్రజలకు సరిపడే విధంగా భోజన వసతులు కల్పించాలని కలెక్టర్ డిటిడిఓను ఆదేశించారు. అలాగే పారిశుధ్యం, వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. భక్తులకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, భద్రత దృష్ట్యా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతర పర్యవేక్షణ కోసం అన్ని శాఖల అధికారులతో నోడల్ ఆఫీసర్లను నియమించామని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులు సంతృప్తి చెందేలా ఏర్పాట్లు చేయాలని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే చెంచు భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెంచు నాయకులు పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, పిఓ ఐటీడీఏ మేనేజర్ జాఫర్, వివిధ శాఖల జిల్లా అధికారులు అప్పా పూర్ పెంట గ్రామ సర్పంచ్ శివమ్మ, చెంచు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలి

**దశాబ్దాల పసుపు రైతుల కల సాకారం చేసాను**

**మూడు కేంద్రీయ విద్యాలయాలు, రెండు నవోదయ విద్యాలయాలు మంజూరయ్యాయి**

**పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలపై పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ కౌంటర్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం) :** నిజామాబాద్ అభివృద్ధిపై ప్రశ్నించే ముందు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో దశాబ్దాలుగా పసుపు రైతుల కలగా ఉన్న జాతీయ పసుపు బోర్డు నిజామాబాద్ గడ్డపై సాకారమైందని, దీనితో పసుపు ధరలు పెరిగి, పసుపు పంట పసిడి పంటగా మారే దిశగా చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఏడు ఆర్వోబీల (మాధవ్ నగర్, మామిడిపల్లి, అడివిమామిడిపల్లి, అర్సపల్లి, గోవింద్‌పేట్, బోధన్ తదితర ప్రాంతాలు) నిర్మాణంతో ఇందూరు నగర రూపురేఖలు మారుతున్నాయని, మహంతం, దర్యాపూర్, జానకంపేట ప్రాంతాల్లో ఆర్‌యూబీల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. రూ.53 కోట్ల వ్యయంతో నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని, అలాగే ముద్కేడ్ -- డోన్ స్టేషన్ల మధ్య 418 కిలోమీటర్ల డబ్లింగ్ ప్రాజెక్టుకు, పటాన్ చెరు -- ఆదిలాబాద్ కొత్త రైల్వే లైన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, పనులు శరవేగంగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఆర్మూర్ -- జగిత్యాల -- మంచిర్యాల రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, బోధన్- బాసర- భైంసా మార్గం ద్వారా నూతన జాతీయ రహదారి ఏర్పడిందని, అంతే కాకుండా వందల కిలోమీటర్ల మేర బోధన్- నిజామాబాద్, నిజామాబాద్ - ఆర్మూర్ మార్గాలలో రోడ్డు వెడల్పు పనులు పూర్తయ్యాయన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, సిఆర్‌ఎఫ్ లాంటి పథకాల ద్వారా 26 రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని గుర్తు చేశారు. అలాగే మూడు కేంద్రీయ విద్యాలయాలు, రెండు నవోదయ విద్యాలయాలను మన ప్రాంతానికి తీసుకురావడంతో వందలాది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడిందని, మూడు కొత్త పోస్టాఫీసులు ఏర్పాటు చేయడంతో ప్రజలకు తపాలా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చాయని, పీ ఎఫ్ కార్యాలయంలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయడం వలన, 28,000 పైగా బీడీ కార్మికుల వివరాలు సరి చేయబడినాయన్నారు. ఇందూరు పార్లమెంట్ ప్రజల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన "అర్వింద్ ఫర్ అస్" హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా గల్ఫ్ లో మృతి చెందిన 141 మృతదేహాలను, గల్ఫ్ లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న 508 మందిని స్వదేశానికి రప్పించడం జరిగిందని, పార్లమెంట్లో నేను మాట్లాడిన ఆపరేషన్ మలేషియా, ఆపరేషన్ మయన్మార్ ద్వారా వేల మందిని భారత ప్రభుత్వం స్వదేశానికి తీసుకురాగలిగిందని ఆయన పేర్కొన్నారు. ఇవే కాకుండా మౌలిక వసతులు, రవాణా, విద్య, వ్యవసాయం, తపాలా, వీధి వ్యాపారులకు , యువతకు ముద్ర లోన్లు , ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమాల ద్వారా వేలాది కోట్ల రుణాల లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అమలయ్యాయని, ఇవన్నీ రూపాయి కమిషన్ లేకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా రూపొందించబడ్డాయన్నారు. ఈ పనులన్నీ కూడా గడిచిన 7 సంవత్సరాలలో జరిగాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే ఆర్మూర్- ఆదిలాబాద్, బోధన్ బీదర్ రైల్వే లైన్ ల ఏర్పాటు, నిజామాబాద్ మీదుగా వందే భారత్ రైలు, ముద్ ఖేడ్- డోన్ డబ్లింగ్ లైన్ పనులు పూర్తయిన వెంటనే ముంబై, ఢిల్లీకి మరిన్ని కొత్త రైళ్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. ఇవన్నీ కేవలం ట్రైలర్ మాత్రమేనని, ముందు ముందు జరిగేది ఇంకా ఉందని వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి సూచించారు.

## ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**నర్సంపేట ఫిబ్రవరి6 (నినాదం) :** ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.నర్సంపేట జెడ్పి సెకండరీ స్కూల్ లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం పీఓలు, ఏపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణలో పారదర్శకత, సమర్థత ఎంతో కీలకమని, చిన్న పొరపాటు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. శిక్షణ అనంతరం నర్సంపేట మునిసిపల్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు తదితర సామగ్రి సరైన సంఖ్యలో, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందించాలని, ప్రక్రియ నిబంధనల ప్రకారం, సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి పూర్తిస్థాయి అవగాహనతో పనిచేయాలని, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న పీఎం శ్రీ జెడ్పి సెకండరీ స్కూల్ పరిసరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రాధానోపాధ్యులు తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, మునిసిపల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పీఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.

# అవినీతి పరుడు కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి

**కార్పొరేషన్ ఎన్నికల్లో పిసిసి అధ్యక్షుడు ఎన్ని కోట్లకు అమ్ముడుపోయాడో ప్రజలకు సమాధానం చెప్పాలి**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం) :** ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని, 19 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి 17 ఏళ్లుగా మున్సిపల్ కార్పొరేషన్ లో ఆస్తి పన్ను కట్టకుండా ఎగగొట్టి ఇప్పుడు కార్పొరేటర్ సీటు వచ్చిందని అక్షరాల 8 కోట్ల 16 లక్షల పైచిలుకు పన్ను కట్టిన అతను గెలిస్తే డివిజన్ కు డివిజన్ ప్రజలకు ఏం న్యాయం చేస్తారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. అసలు ఆయనకు ఏం అనుభవం ఉందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ టికెట్ ఇచ్చారని ఎన్ని కోట్లకు మహేష్ కుమార్ అమ్ముడు పోయారని ఆరోపించారు. డివిజన్ లో ప్రజలకు డబ్బు ఆశ చూపి ఓట్లు వేయించుకునే కుట్ర పన్నుతున్నారని . అవినీతిపరుడైన ఆయన రాజకీయ పరిజ్ఞానం లేని ఆయన సతీమణికి ఏ విధంగా టిక్కెట్ ఇచ్చారో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆయన ఒక వ్యాపారవేత్త అని ప్రజలు అతనిని గెలిపిస్తే రాజకీయాలను వ్యాపారంగా మార్చి ఇందూరును పూర్తిగా కబ్జా చేసి ఎక్కడపడితే అక్కడ తమ వ్యాపార సామ్రాజ్యాలు విస్తరింప చేస్తారని ఆయన దుయ్యబట్టారు. అదే డివిజన్ లో బిజెపి పార్టీ నుండి తమ అభ్యర్థి అయిన నా సోదరుడు లాంటి నాగోళ్ళ లక్ష్మీనారాయణ ఎటువంటి మచ్చలేని నాయకుడని అందుకే సర్వేలన్నీ అతను దాదాపు 45 శాతం మెజారిటీతో గెలుస్తాడని ప్రకటిస్తున్నాయని అన్నారు. తను ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎక్కడ కూడా అవినీతికి తావివ్వకుండా పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. బిజెపి అంటేనే అభివృద్ధి అని అభివృద్ధి అంటేనే బిజెపి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో మెజార్టీ స్థాయిలో బిజెపి పార్టీ గెలుస్తుందని ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు. అవినీతిరహిత కార్పొరేషన్ ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## బాల్యవివాహాలకు ప్రయత్నిస్తే కఠినచర్యలు తీసుకుంటాం







**రథయాత్రను ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ**



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం):** ఎవరైనా బాల్య వివాహం చేయుటకు ప్రయత్నించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి హెచ్చరించారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం బాల్య వివాహ నిర్మూలన రథయాత్రను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ప్రాజెక్టు ఆఫీసర్స్ జునైద్, సుచేతతో కలిసి ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన కరపత్రాలను, పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ ఆవిష్కరించారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్స్ జునైద్, సుచేత లను జిల్లా కలెక్టర్, ఎస్పీ శాలువాలతో సన్మానించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.అనంతరం కలెక్టర్ కార్యాలయ గేటు వరకు ర్యాలీ తీశారు.ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ రథయాత్ర వాహనం వనపర్తి జిల్లాలోని గ్రామాలలో 30 రోజుల పాటు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాంబాబు, సిబ్బంది, జిల్లా స్థాయి అధికారులు, సిడిపిఓలు, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సిబ్బంది, లేబర్ డిపార్ట్మెంట్ సిబ్బంది, ప్రాజెక్టు కోఆర్డినేటర్స్ అడ్విన్ థామస్, చంద్రశేఖర్, విశ్వకాంత్, సోషల్ మొబిలైజర్స్ రాజశేఖర్, కన్నన్ కుమార్, దివ్యభారతి, ముబిన్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ప్రాజెక్ట్ జోగులాంబ గద్వాల జిల్లా, మహబూబ్ నగర్ జిల్లా సిబ్బంది, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సీనియర్ సిబ్బంది శ్రీలక్ష్మి, అరుణ జ్యోతి, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నగర పాలనలో నిర్లక్ష్యం సహించేది లేదు

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పారిశుద్ధ్యం, పన్నుల వసూలు, అభివృద్ధి పనులపై కఠిన ఆదేశాలు**

**4 వారాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి**



**ఖమ్మం ప్రతినిధి,ఫిబ్రవరి 06 :(నినాదం):** నగర పాలక సంస్థ విధులను బాధ్యతాయుతంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఖమ్మం కలెక్టరేట్‌లోని ప్రజ్ఞ సమావేశ మం దిరంలో శుక్రవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, నగరంలో పారిశుద్ధ్య స్థాయి ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ వల్ల కొంత పురోగతి కనిపిం చినప్పటికీ, మరోసారి సమగ్ర ప్రణాళికతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టా లని సూచించారు.చెత్త రవాణా వాహనాలన్నింటికీ జీపీఎస్, ఫ్యూయల్ సెన్సార్లు తప్పనిసరిగా అమర్చాలని, వాహనాల కదలికల ను నిరంతరం మానిటరింగ్ చేయా లని తెలిపారు. వాహనాలకు అవ సరమైన మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని, పారిశుద్ధ్య కార్మికుల హాజరు కోసం ఎఫ్ఆర్ ఎస్ విధానం అమలు చేయాలని ఆదేశించారు.నగరంలో కనీసం వెయ్యి ఓపెన్ ప్లాట్లను గుర్తించి పిచ్చి మొక్కలు తొలగించాలని, చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మీడియ న్‌లు, ప్రధాన రహదారులు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనుమతి లేకుండా బ్రిడ్జీలు, బహిరంగ ప్రదేశాల్లో హోర్డింగులు, పోస్టర్లు ఏర్పాటు చేయడాన్ని కట్టడి చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించి కేసులు నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.నగరానికి మంజూరైన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తిస్థా యిలో గ్రౌండింగ్ కావాలని, నాణ్య తతో పనులు పూర్తి చేయాలని తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిపై ప్రతివారం నివేదికలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూలు కేవలం 32 శాతం మాత్రమే ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. నోటీ సులు జారీ చేసినప్పటికీ పన్ను చెల్లించని భవనాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుని సీజ్ చేయాలని సూచిం చారు. వాణిజ్య భవనాల పన్ను వసూలు పెంచేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, పన్ను కట్టని వ్యాపా రుల ట్రేడ్ లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు.ఫుట్‌పా త్‌లు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అనధికార ర్యాంప్‌లకు అనుమతి ఇవ్వవద్దని స్పష్టం చేశారు. రోడ్లపై డస్ట్ తగ్గించేందుకు పేవ్‌మెంట్ పనులు చేపట్టాలని సూచించారు. అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన త్రాగునీటి పనులు సకాలంలో పూర్తిచేయాలని, మోటార్ల మరమ్మ త్తులతో విద్యుత్ వ్యయం తగ్గిం చాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 1.6 కిలోమీటర్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను అదనపు సిబ్బందితో 4 వారాల్లో పూర్తిచే యాలని ఆదేశించారు.నగరంలో అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థి తుల్లో అనుమతించబోమని స్పష్టం చేసిన కలెక్టర్, డార్క్ ఏరియాలు లేకుండా సరిపడా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమా వేశంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, మున్సిపల్ ఇఈ కృష్ణలాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో వెక్కిరిస్తున్న శిలాఫలకాలు

- 100పడకల దవఖాన బిఆర్‌ఎస్ హయాంలోనే...
- కోదాడ అభివృద్ధిపై ఎప్పుడైనా చర్చకు సిద్ధం
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, ఫిబ్రవరి 6 (నినాదం):** అవినీతి అబద్ధాలు ఆర్భాటం కలగలిపితే అది ఉత్తం అని, రెండు సంవత్సరాల కాలంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, నిధుల మంజూరు కోట్లలో చూపిస్తూ ఆచరణలో మాత్రం అభివృద్ధి పనులు ఒక్క అడుగు ముందుకు వేయలేదని, ఆయనవన్నీ ఉత్తరప్రగల్భాలేనని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిల ధ్వజమెత్తారు శుక్రవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు.. కోదాడ నియోజకవర్గాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని చెప్పుకోవడం మే తప్ప ఆచరణలో శంకుస్థాపనలకే పరిమితమని స్పష్టం చేశారు. అందుకు కోదాడ నియోజకవర్గంలోని శిలాఫలకాలే సాక్షిభూతా లన్నారు శంకుస్థాపనలు చేసి ఒకటిన్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ తట్టెడు మట్టి పోయలేదని ఇప్పటికే ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు.. కోదాడ వంద పడకల ఆసుపత్రి టిఆర్ఎస్ హయాంలోనే మంజూరు అయిందని, ఈ అంశంపై అప్పటి ముఖ్యమంత్రికేసీఆర్ ను కలిసిన విషయాన్ని గుర్తు చేస్తూ జీవో కాపీని విలేకరులకు చూపించారు.. ఉత్తం వి ప్రగల్భాలే అనటానికి ఇంతకన్నా సాక్ష్యం ఏం కావాలని ఎద్దేవా చేశారు... తాను ఎమ్మెల్యేగా కోట్లాది రూపాయల నిధులను రప్పించి కోదాడ పట్టణంతోపాటు నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన విషయాన్ని ఆయన ఆధారాలతో గుర్తు చేశారు.. సెంట్రల్ లైటింగ్ సిస్టం. ఉత్తంపద్మావతి కాలనీలోని మౌలిక వసతులు, పార్కు ప్రధాన రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు జరిగిన విషయాన్ని స్పష్టం చేశారు.. బస్టాండ్ అభివృద్ధికి 17.90 కోట్లు మంజూరు చేసిన నిధులు కాగితానికే పరిమితం అని ఆ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు అన్నారు.. రెండు ని నియోజకవర్గాలలో చేపట్టిన ఎత్తిపోతల పథకాలు ఒక్కటి కూడా ఉపయోగం లోకి రాలేదని విమర్శించారు.. తమ పార్టీ హయాంలోనే లేఔట్ స్థలాలను మున్సిపాలిటీకి అప్పగించా మనీ పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గాలికి వదిలేసి మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థిని ఖరారు చేసేందుకు 10 లక్షలు డిపాజిట్ చేయించారన్నారు... అభివృద్ధి పేరుతో మునిసిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగలేక డబ్బు సంచులతోపాటు టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను అర్ధరాత్రి ఆయన ఆయన తాబేదారు ఫోన్లో బెదిరించటం ఏమిటి అన్నారు. ఎదురెడ్డి పోరాడలేకనే ఈ చిల్లర పనులు చేస్తున్నారన్నారు... తమ కౌన్సిలర్ అభ్యర్థులను బెదిరిస్తే ఇక సహించేది లేదని అవసరమైతే ప్రత్యక్ష దాడులకు దిగుతామని ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.. 11న జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో బీ ఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ మాజీ అధ్యక్షుడు కుకడపు బాబు శెట్టి సురేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలపై ప్రజలు ఆలోచించాలి





**అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి**

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**

**మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యం**

**బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి**

**డోర్నకల్/మరిపెడ, ఫిబ్రవరి 06(నినాదం):** మరిపెడ పట్టణంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలో 10 వ వార్డ్ బాధవత్ బేబీ రవి నాయక్,11 వ వార్డ్ సత్యవతి యుగేందర్, 9వ వార్డ్ గుగులోత్ గోరి రవీందర్,14 వ వార్డ్ శ్రీ రాములు,1 వార్డ్ రవి వార్డులలో విస్తృత ప్రచారం చేసినా అనంతరం మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది..అని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను ఆయన గట్టిగా నిలదీశారు. రైతుబంధు,తులం బంగారం, వృద్దులకు 4,000 పెన్షన్, వడ్లకు 500 బోనస్, మహిళలకు 2,500, బతుకమ్మ చీరలు వంటి హామీలు ఏవీ అమలు కాలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన మొత్తం బకాయిల పాలనగా మారిందని పేర్కొంటూ, రైతుబంధు,సన్న వడ్లకు బోనస్, ఫీజు రీయింబర్స్‌మెంట్,షాదీ ముబారక్,పెన్షన్లు వంటి అనేక బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని అన్నారు. రైతులు, కార్మికులు,నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర అన్యాయం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇంటింటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను వారి హామీలపై ప్రజలు గట్టిగా ప్రశ్నించాలని,మాయమాటలు నమ్మవద్దని గుడిపూడి నవీన్ రావు పిలుపునిచ్చారు. మన తెలంగాణను కాపాడుకోవాలంటే, అభివృద్ధి నిలబెట్టాలంటే, మరిపెడ మున్సిపల్ అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలి. అని మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ బీఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు హామీల పేరుతో అంగట్లో హరాసు పాట పాడినట్టు నెరవేరాని హామీలను ప్రజలు ఇచ్చి మోసం చేసిందన్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతుంటే నాకేమి పట్టనట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ లు,వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి..

# అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

**గూడెం ప్రజలే నా బలం**

**వార్డులో మాపై సానుభూతి ఉంది**

**22 వార్డులో కమలం పార్టీ విస్తృత ప్రచారం చేసిన పెంద్ర కమలమ్మ కృష్ణ**





**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం):** ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చానని ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని 22వ వార్డు బిజెపి అభ్యర్థి పెంద్ర కమలమ్మ కృష్ణ అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం వార్డులో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలకు మాపై సానుభూతి ఉందని గూడెం ప్రజలు తనను కూతురు వలె ఆదరిస్తున్నారని తెలిపారు. ప్రచారం లో వార్డు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆశీర్వాదంతో రాష్ట్ర నాయకుడు సంకినేని వెంకటేశ్వరరావు ఆశీస్సులతో వార్డులో తప్పకుంట విజయం సాధిస్తానని వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు . అనంతరం వార్డులో భారీ ర్యాలీని నిర్వహించారు.

# గెలుపు దిశగా అడుగులు వేస్తున్న స్వతంత్ర అభ్యర్థి గంట్ల గౌతమ్ రెడ్డి



**డోర్నకల్/మరిపెడ, ఫిబ్రవరి 06(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థి గంట్ల గౌతమ్ రెడ్డి ప్రచారంలో దూసుకెళ్తున్నాడు. గెలుపు దిశగా అడుగులు వేస్తూ నిత్యం వార్డులలో తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ,ఓటేసి గెలిపిస్తే వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎయిర్ కండిషనర్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని మరిపెడ మున్సిపాలిటీ 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గంట్ల గౌతమ్ రెడ్డి ఇంటింటిని విస్తృతంగా పర్యటించి నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 12వ వార్డులో శివాలయం బజార్,గుండెపుడి ప్రచారం రోడ్డు,ఎర్రగడ్డ బజార్ లో ప్రజలను నేరుగా కలుస్తూ ఎయిర్ కండిషన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో, గెలిపించగలరని ప్రచారం నిర్వహించారు. వారి వెంట తమ్మనబోయిన ఉమేష్, వంగవీటి భరత్, వెర్మారెడ్డి ప్రవీణ్, గుండాగాని నరేష్, కాసారపు రమేష్, బుధరపు శ్రీను, ఊడుగుల రాజు,కృష్ణ,గంధసిరి రఘు,ఉప్పుల మహేష్,సుంకరి నరేష్,మహేష్,వీరన్న,అలువాల వెంకన్న, చిదుముల మహేష్, బొజ్జ సాయి,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ప్రచారం నిర్వహించిన షేక్ అజీజ్



**డోర్నకల్/మరిపెడ, ఫిబ్రవరి 06(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి షేక్ అజీజ్ గెలుపు కోసం డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ ప్రమీల ఇంటింటా తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. 12వ వార్డులోని కాంగ్రెస్ బజారులో ప్రజలను నేరుగా కలుస్తూ తనకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రునాయక్ సారధ్యంలో వారి సూచనల తో 12వ వార్డు వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని,తమను భారీ మెజార్టీతో గెలిపించాలని,12వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వార్డులో ఉన్న ప్రజా సమస్యలను తమ సొంత సమస్యలుగా భావించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్,ఇంటింటికి సన్న బియ్యం,కళ్యాణ లక్ష్మి, రైతులకు రుణమాఫీ, క్వింటాకు 500 రూపాయల బోనస్, వంటి పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని, ఈ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. వారి వెంట, టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, ఉప్పల మధు,కుడితి వెంకట్ రెడ్డి,దేవరశెట్టి వెంకన్న,చింతల వెంకన్న, లక్ష్మారెడ్డి,ఉప్పల సత్యం, దేవరశెట్టి లక్ష్మీనారాయణ,దేవరశెట్టి కృష్ణమూర్తి,ముదిరెడ్డి నరేష్, గంధసిరి కృష్ణమూర్తి, దేవరశెట్టి శ్రీకాంత్, మధు,భాస్కర్, వెంకటేశ్వర్లు,దేవరశెట్టి నిర్మల్ రాజు,ఉపేందర్, మహిళా కార్యకర్తలు భయ్యా నిర్మల, సుభద్ర, నరస్సమ్మ, దేవరశెట్టి ధనమ్మ, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 22వ వార్డు ప్రజల చూపు హస్తం వైపు


**సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా**

**గెలిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తా**

**వార్డు ప్రజల శ్రేయస్సే ధ్యేయం**

**విస్తృత ప్రచారంలో కౌన్సిలర్ అభ్యర్థి అలివేలు చంటిబాబు**





**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం):** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పట్టణంలోని 22 వ వార్డులో హస్తం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎలుగూరి అలివేలు చంటిబాబు ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు చేరుస్తూ వార్డు ప్రజలలో జోష్ నింపుతున్నారు. ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో రాజకీయాలలో కి వచ్చామని 1999 సంవత్సరంలో కౌన్సిలర్ గా గెలిచిన నాటి నుండి ప్రజలలోనే ఉన్నామని పేర్కొన్నారు. గెలిచిన అనంతరం వార్డును మరింత అభివృద్ధి చేస్తామని వార్డు ప్రజల శ్రేయస్సు తమ ధ్యేయమని అన్నారు.

**ఆదరిస్తున్న వార్డు ప్రజలు..**

ప్రచారంలో భాగంగా వార్డులో తిరుగుతున్నప్పుడు ప్రజలు తనను ఆడబిడ్డ వలె ఆదరిస్తున్నారని ముఖ్యంగా మహిళలు, యువత అండగా నిలబడి స్వచ్ఛందంగా ప్రచారం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. వార్డు ప్రజలు తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# మా ఓటు దంతాల సాయి ప్రియకే..





**తెగేసి చెబుతున్న 39 వార్డు ప్రజలు**

**పదవి లేకుండా అందరి సమస్యలు తీర్చారు**

**వార్డు ప్రజలు కూతురు వలె ఆదరిస్తున్నారు**

**అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా..**

**దంతాల సాయి ప్రియ సందీప్**

**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం):** పలుమార్లు వేసిన మా ఓటు వృధా అయిందని ఈసారి మా ఓటును దంతాల సాయి ప్రియ సందీప్ కుమార్ కి వేస్తామని 39 వ వార్డు ప్రజలు ఘంట పదంగా చెబుతున్నారు. గత మూడు రోజుల నుంచి వారు చేస్తున్న ప్రచారం విజయోత్సవ ర్యాలీని తలపిస్తుంది. శుక్రవారం వార్డులో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ గత పది సంవత్సరాల నుండి చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తుందని అన్నారు. ప్రచారంలో ప్రజలు తనను కూతురు వలె ఆడబిడ్డ వలె భావిస్తున్నారని ముఖ్యంగా మహిళల యువత స్వచ్ఛంద ప్రచారం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

**పదవి లేకుండానే అందరి సమస్యలు తీర్చాం**

పదవి లేకుండానే తన భర్త సందీప్ కుమార్ వార్డులో ఎంతోమంది సమస్యలను తీర్చారని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన తీరు వార్డు ప్రజలు ప్రచారంలో తనతో పంచుకుంటున్నారని పేర్కొన్నారు.

**అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా..**

అవకాశం ఇస్తే వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని వార్డులో వృద్ధులు పెన్షన్ తీసుకోవడానికి దూర ప్రాంతానికి వెళ్తున్నారని గెలిచిన అనంతరం వార్డులోనే పెన్షన్ ఇప్పిస్తానని అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి చేసిన అభివృద్ధి తన ఓటు బ్యాంక్ అని ఆయన ఆశీర్వాదంతో తప్పకుండా విజయం సాధిస్తానని పేర్కొన్నారు. అనంతరం వార్డులో భారీ ర్యాలీని నిర్వహించారు.



# 22వ వార్డులో కారు జోరు

# గడపగడపకు ప్రచారం





- పదేళ్ల బీఆర్ఎస్ పాలనే తమ ఓటు బ్యాంకు
- ప్రజల స్పందన తమకు బలాన్ని ఇస్తుంది
- విస్తృత ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి మోత్కూరి దుర్గమ్మ

**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 6 (నినాదం):** సూర్యాపేట పట్టణంలోని 22వ వార్డు మున్సిపల్ ప్రచారంలో కారు జోరు కనబడుతుంది ముఖ్యంగా టిఆర్ఎస్ అభ్యర్థి మోత్కూరి దుర్గమ్మ గడపగడపకు ప్రచారం చేస్తూ టిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రచారంలో వార్డు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి బీఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను పొందిన ప్రతి ఒక్కరూ తమకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.

వార్డులో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ప్రచారం చేసినప్పటి నుండి తమకు అదనపు బలం చేకూరిందని పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ వార్డులో విజయం సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోత్కూరి సందీప్, పరెడ్డి ఉపేందర్ రెడ్డి, వార్డు అధ్యక్షుడు ,గోనె అశోక్, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

- ఏఐఎఫ్ టు యు రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ పిలుపు




**జవహర్‌నగర్, ఫిబ్రవరి 6 (నినాదం):** లేబర్ కోడ్స్ ల రద్దుకై ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐఎఫ్ టుయు రాష్ట్ర అధ్యక్షులు వై. మల్లేష్ పిలుపునిచ్చారు. బృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ హాజరై ప్రసంగిస్తూ ఈనెల 12వ తేదీన జరుగు దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు భాగస్వాములు కావాలని ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడులుగా మూడు రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడం వల్ల ఎంతో పోరాట పటిమ త్యాగాలతో బలిదానాలతో సాధించుకున్న హక్కులు కనుమరుగుతాయని, కార్మిక వర్గ కుటుంబ సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్మును ప్రభుత్వం దుబారా ఖర్చుకు పెట్టకుండా ప్రజలకి వినియోగించాలని, కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని, పరిశ్రమలను వ్యవసాయ రంగాలను ధ్వంసం చేస్తున్న విదేశీ శక్తులను ఖండించాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అడవులను సహజ సంపదను అప్పగించే ప్రక్రియ కొన సాగుతున్నా యన్నారు. ముఖ్యంగా భారతదేశంలోని అసంఘటిత కార్మికులతో పాటు గ్రామీణ పేదలు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని కార్మికుల రైతుల హక్కుల కోసం ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నాపురం యాదయ్య, కొయ్యాడ వెంకటేష్, మరాటి బాబు, చెన్నారెడ్డి, బూడిద వెంకటేష్ ,నాయకులు శివనాయక్, రవి, నరసింహ, శ్రీను, రమేష్, యాదగిరి, భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఆరోగ్య శాఖలో ఆకస్మిక తనిఖీల దూకుడు..!

**పినపాక-కరకగూడెం-జానంపేట పీహెచ్‌సీల్లో డిఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ మెరుపు తనిఖీ**

**సమయపాలనపై అధికారులకు కఠిన ఆదేశాలు**

**సాధారణ కాన్పుల పెంపుపై స్పష్టమైన దిశానిర్దేశం**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి06 (నినాదం):** జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ గురువారం ఆకస్మిక తనిఖీలకు దిగారు. జిల్లాలోని పినపాక, కరకగూడెం, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన అనూహ్యంగా తనిఖీ చేసి, అక్కడి సేవల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని బట్టుపల్లి ఉపకేంద్రాన్ని కూడా సందర్శించిన డీఎంహెచ్ఓ, అక్కడ నిర్వహించిన 'ఫ్రైడే--ఫ్రైడే' కార్యక్రమంలో పాల్గొని గర్భిణులు, మహిళలకు అందుతున్న సేవలను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన డాక్టర్ తుకారాం రాథోడ్, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై పలు కీలక సూచనలు చేశారు. వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలి, హాజరు పట్టికను నిర్లక్ష్యం లేకుండా నిర్వహించాలి, రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి అని స్పష్టంగా ఆదేశించారు. ప్రత్యేకంగా ప్రసవ సేవలపై దృష్టి సారించిన ఆయన, అవసరం లేని సిజేరియన్ కాన్పులను తగ్గించి, సాధారణ కాన్పులు ఎక్కువగా జరిగేలా ప్రోత్సహించాలి అంటూ వైద్యాధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. ఈ తనిఖీల కార్యక్రమంలో సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం సహించేది లేదన్న స్పష్టమైన సంకేతంగా డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి.

# వసతి గృహాల ఆకస్మిక తనిఖీలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లిజిల్లా కేంద్రంలోని జడ్పీఎస్, ఎంపీపీఎస్, కెజిబివి ప్రభుత్వ పాఠశాలలు, బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లను ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలు, హాస్టళ్లలో ఆహారం తయారు చేసే సిబ్బందికి ఆహార భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఆహార తయారీ సమయంలో తప్పనిసరిగా హెడ్‌క్యాప్స్, గ్లోవ్స్ ధరించాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. అలాగే, ఆహారాన్ని నిర్వహించే సిబ్బంది నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, ఆరోగ్య రికార్డులను నిర్వహించాలన్నారు. పిల్లల ఆరోగ్యం అత్యంత కీలకమని, నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఆహార భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, ఏవైనా లోపాలు కనిపిస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# బానిస భావజాలంలో విమర్శల జోరు!

**గతంలో వికీలీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది.**

ఎడిటోరియల్

ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చుకునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదునుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యవభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ‍ ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్దత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్చీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంత ర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టిన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

# గడ్చిరోలిలో మరోమారు కాల్పులు

## ముగ్గురు మావోయిస్టుల మృతి



మహారాష్ట్ర – ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో.. పోలీసులు, భద్రతా బలగాలు గురువారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవిలోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యాయి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఈ హోరాహోరీ పోరులో కమాండో దీపక ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో అధికారిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలిలో ఏకే–47, స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు. ఘటనా స్థలంలో పోలీసులు.. ఆయుధాలు, విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రాంతంలో ఇంకా కొందరు మావోయిస్టులు దాగిఉండే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌తో గడ్చిరోలి జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. స్థానికులను అప్రమత్తం చేసిన అధికారులు.. అటవీ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు. ఎన్‌కౌంటర్ పూర్తైన తర్వాత మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# సౌర విద్యుత్ కాంతులతో.... వెలిగిపోతున్న తెలంగాణ

**సూర్యుడు ప్రధాన శక్తి వనరు. ప్రతిరోజు సూర్యుని శక్తి మిగతా వాటి నుండి ఉత్పత్తి అయ్యే శక్తి కంటే 600 రెట్లు ఎక్కువ. ఈ శక్తిని పూర్తిగా వినియోగించుకోవడం సాధ్యమైతే మానవాళికి మరే ఇతర శక్తి వనరులు అవసరం లేదు. నీటిని వేడి చేయడానికి విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ఈ శక్తిని సేకరించేందుకు అనేక పద్ధతులు అభివృద్ధి చేయబడ్డాయి. 1970లో ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగిన తర్వాత సౌర శక్తిని ఉపయోగించుకునేందుకు పరిశోధనలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను అనేక దేశాలు ప్రారంభించాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సౌరశక్తి ఉత్పత్తి ఇప్పటికే ప్రాథమిక దశలోనే ఉంది. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు రాయతీయులు పథకాల ద్వారా సౌర శక్తిని ప్రత్యామ్నాయ వనరుగా ప్రోత్సహించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాయి. 2014 నాటికి సౌర శక్తి స్థాపిత సామర్థ్యం 1 ఎం డబ్ల్యు. ప్రస్తుతం 1 ఎండబ్ల్యూపి సామర్థ్యంలో రేవులపల్లి జోగులాంబ జిల్లాల వద్ద ఉన్న ప్రియదర్శని జూరాల జలప్రాజెక్టు కింద మాత్రమే సౌరశక్తి ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు.**





తెలంగాణలో ప్రైవేట్ రంగంలో సౌరశక్తి: ప్రభుత్వ సంస్థతోపాటు ప్రైవేట్ రంగంలో కూడా సౌర శక్తిని ఉత్పత్తిలో పాలు పంచుకుంటుంది. ఏప్రిల్ 30, 2020 నాటికి ప్రైవేట్ సౌరశక్తి ఒప్పంద సామర్థ్యం 3680 మెగావాట్లు. తెలంగాణలో సౌరశక్తి ప్లాంట్లు: 1.ఎమ్మెస్ అండ్రోమేడా ఎనర్జీ దీని సామర్థ్యం 750 కి. వా.ప ఈ ప్రాజెక్టు మెదక్ జిల్లాలోని నరసాపురం మండలం అవంచ గ్రామంలో ఉంది.2. ఫోటో ఎనర్జీ సిస్టం దీని సామర్థ్యం 1000 కి. వా.పా. ఇది రంగారెడ్డి జిల్లాలోని మోయిన్పేట మండలం మెయిన్ పేట గ్రామంలో ఉంది.3. భవాని ఇంజనీరింగ్: దీని సామర్థ్యం 1000కి. వా.ప. ఇది నల్గొండ జిల్లాలోని నార్కెట్పల్లి మండలం మాధవ ఎదవల్లి గ్రామంలో ఉంది 4. తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ విద్యుత్ సౌదా హైదరాబాద్ ఖైరతాబాద్: దీని సామర్థ్యం 1000కి. వా.ప. ఇది మహబూబ్నగర్ జిల్లాలోని జూరాల జల విద్యుత్ కేంద్రం దగ్గర ఉంది 5. సోలార్ సెమీ కండక్టర్ ప్రైవేట్ లిమిటెడ్ దీని సామర్థ్యం 750 కి. వా.ప. ఇది రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని శ్రీనగర్ గ్రామంలో ఉంది 6. రామకృష్ణ ఇండస్ట్రీస్ ఇది వెయ్యికి వాప సామర్థ్యం గలదు. ఇది రంగారెడ్డి జిల్లాలోని షాద్నగర్ మండలం కిషన్ నగర్ గ్రామంలో ఉంది.

తెలంగాణ సౌరశక్తి విధానం:2022 నాటికి 100 మెగావాట్ల మరియు 2050 నాటికి 200 గిగావాట్ల సౌర సామర్థ్యాన్ని పెంచే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని భారత ప్రభుత్వం నిర్దేశించుకుంది. ఈ లక్ష్యాలను సాధించడానికి భారత ప్రభుత్వం 300 కంటి ఎక్కువ సూర్యరశ్మి రోజులకు 5.5 కిలోవాట్ల సౌర శక్తి సామర్థ్యాన్ని తెలంగాణ ప్రాంతంలో అమలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సౌర సామర్థ్యాన్ని గణనీయంగా వినియోగించుకోవడం కోసం సోలార్ మార్కెట్లో సానుకూలమైన అవకాశాలనుఉపయోగించుకోవాలని మరియు భారత ప్రభుత్వం అందించిన చేయూతను ఉపయోగించుకోవాలని భావిస్తుంది సౌర శక్తి పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు కలిగి ఉంది. ఇది సౌర శక్తి అభివృద్ధి దారులకు ఎక్కువ సౌర శక్తిని సాధ్యమైనంత వరకు ఉత్తమ పద్ధతిలో వినియోగించుకోవడానికి వీలు కల్పించే వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. దాని వినియోగదారులకు పోటీ తత్వ నమ్మకమైన విద్యుత్ సరఫరాను అందించడానికి దీర్ఘకాలంలో స్థిరమైన ఇంధనం నిర్ధారణ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన లక్ష్యాన్ని చేరుకోగలరని భావిస్తున్నారు.

సోలార్ పార్కులు: సోలార్ పార్క్ అనేది సౌర విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిలో కేంద్రీకృతమైన జోన్. ఇది డెవలపర్లకు సరైన మౌలిక సదుపాయాలు మరియు ప్రాజెక్టుల ప్రమాదాన్ని తగ్గించడంతోపాటు అనుమతి ప్రక్రియను సులభతరం చేసే ప్రాంతాన్ని అందిస్తుంది. సోలార్ పార్క్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కేంద్ర ఏజెన్సీ మరియు ప్రైవేటు రంగ భాగస్వామ్యంతో ప్రైవేట్ రంగంలో స్వతంత్రంగా ఏర్పాటు చేస్తుంది.

సోలార్ గ్రూప్ టాప్ ప్రాజెక్టులు: పబ్లిక్ భవనాలు గృహ వాణిజ్య పారిశ్రామిక సంస్థలపై సోలార్ గ్రూప్ టాప్ సిస్టంలను ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎన్ఎస్ఎన్ కింద భారత ప్రభుత్వం ఎంఎన్ఆర్ అందించే అన్ని ప్రోత్సాహకాలు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఇతర పథకాలు మరియు ప్రోత్సాహకాలను గ్రిడ్ అనుసంధానం చేయబడిన సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులకు అలాగే ఆఫ్ గ్రూప్ ఎస్ ఆర్ పి లకు విస్తరించబడుతుంది. సోలార్ పంప్ సెట్లు: కేంద్ర ప్రభుత్వం ఎమ్ఎన్ఆర్ఈఎంఓపి బహుళార్ధక సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సాంప్రదాయ పంప్ సెట్ల స్థానంలో శక్తితో నడిచే పంపు చెట్లను సబ్సిడీ ద్వారా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటుంది. నోడల్ ఏజెన్సీ టీఎస్ డిస్కౌంట్ తరఫున సబ్సిడీలు గ్రాంట్ల ప్రోత్సాహాల కోసం వాటాదారులతో నిమగ్నమై ఉంది. రాష్ట్రంలో సౌర శక్తితో నడిచే పంప్ సెట్ ఏర్పాటు కోసం తెలంగాణలో ప్రాజెక్టు డెవలపర్లు రైతులకు గ్రాస్ మీటరింగ్ సౌకర్యాన్ని కల్పిస్తుంది. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో సోలార్ అభివృద్ధి శక్తి పెంపునకు ఎంతగానో రాయతీయులు ఇస్తూ రైతులకు గ్రాస్ మీటరింగ్ సౌకర్యం కల్పిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో చేయబడిన మొదటి సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్ట్ జూబ్లీహిల్స్ వద్ద హైదరాబాదులో కలదు. 60 మెగావాట్ల సామర్థ్యం గల సౌరశక్తి ప్లాంట్ జహీరాబాద్ లోని మెదక్ జిల్లాలో గలదు. అలాగే 10 మెగావాట్ల సామర్థ్యం గల సౌరశక్తి పవర్ ప్లాంట్ మిడ్జిల్ గ్రామ వద్ద మహబూబ్నగర్ జిల్లాలో కలదు. ఈ విధంగా సౌరశక్తి ఉత్పత్తిలో తెలంగాణ సౌర శక్తి విధానం 2017 కు అనుగుణంగా ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటూ సౌర శక్తి ఉత్పత్తి రంగంలో స్వావలంబన సాధించే దిశగా తెలంగాణ సౌర విద్యుత్ కాంతులతో.... వెలిగిపోతున్న తెలంగాణ కొరకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందనడంలో సందేహం లేదు.


**పందిరి: శ్రీనివాసులు**
**ఎంఏ (జాగ్రఫీ) బిఈడి,**
**ఎంసీజే (జర్నలిజం)**
**పిజి డిసిజె ( జర్నలిజం)**
**ఉస్మానియా యూనివర్సిటీ**




# మద్రాస్ హైకోర్టులో విజయ్‌కు చుక్కెదురు

## ఆదాయపన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత



మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015–16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. 2015–16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ.15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని దాచినందుకు రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. విజయ్ నటించిన కొత్త సినిమా 'జన నాయగన్' వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ ఎప్పుడనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఈ క్రమంలో పన్ను జరిమానా కేసులో విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారులు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 015–16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించినందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ.1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు, ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి.సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ.16కోట్ల పారితోషకంతో పాటు రూ.4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు (టిడిఎస్) జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.

# రెపోరేట్‌లో కానరాని మార్పులు

## యధాతథంగా ద్రవ్యపరపతి విధానం.. ఆర్‌బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా



**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు.**

కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వెమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026–27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదే విధంగా 2026–27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.



ప్రస్తుత బీజీ లైఫ్, పని ఒత్తిడి కారణంగా ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో తలనొప్పి సమస్యను ఎదుర్కొనే ఉంటారు. ఇది మీకు సాధారణ సమస్యగా మాత్రమే కనిపించవచ్చు.అందుకే చాలా మంది దీనికి అప్పటి పూర్తికి ట్యాబ్లెట్స్ వేసుకొని తప్పించుకుంటారు. కానీ ఈ తలనొప్పి పదేపదే మిమ్మల్ని వేధిస్తుంటే, దీని వల్ల మీ రోజు వారి జీవితంలో మీరు ఇబ్బందులు ఎదుర్కొంటే మాత్రం కచ్చితంగా మీరు వైద్యులను కలవాల్సిందే. ఎందుకంటే ఇది ఒక రకమైన మైగ్రేన్ కావచ్చని నిపుణులు చెబుతున్నారు.

# మీకున్నది మైగ్రేనా? లేదా సాధారణ తలనొప్పా
# గుర్తించడం ఎలా?

**మైగ్రేన్, సాధారణ తలనొప్పి మధ్య తేడా ఏమిటి?**
లేడీ హార్డింగ్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.హెచ్. ఘోటేకర్ ప్రకారం.. మైగ్రేన్లు, సాధారణ తలనొప్పుల మధ్య అతిపెద్ద వ్యత్యాసం నొప్పి స్వభావం, ప్రభావం. మీకు నార్మల్ తలనొప్పి వచ్చినప్పుడు మీ తల, నుదిటిపై కాస్తా ఒత్తిడిగా అనిపిస్తుంది. ఇది అలసట, ఒత్తిడి, నిద్ర లేకపోవడం లేదా ఎక్కువసేపు స్క్రీన్ చూడడం వల్ల రావచ్చు. కానీ మైగ్రేన్ నొప్పి మాత్రం చాలా తీవ్రంగా ఉంటుంది. మైగ్రెన్ వచ్చినప్పుడు తల ఒక వైపున విపరీతమైన పెయిన్ వస్తుంది. అలాగే ఈ తలనొప్పి వచ్చినప్పుడు మీకు వాంతింగ్ సెన్సేషన్ కూడా వస్తుంది. అంతేకాకుండా, ఈ నొప్పి చాలా రోజులు ఉంటుంది, కానీ సాధారణ తలనొప్పులు మాత్రం మీరు ట్యాబ్లెట్ వేసుకున్న, లేదా కాసేపు విశ్రాంతి తీసుకున్నా తగ్గిపోతాయి. మైగ్రేన్ల తలనొప్పి తగ్గాలంటే మీకు ప్రత్యేక చికిత్స అవసరం. అందుకే రెండింటి మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

**మైగ్రేన్లను నివారించడానికి చిట్కాలు:**
అయితే మన రోజువారి జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా మైగ్రేన్‌లను తగ్గించుకోవచ్చు. మీరు ప్రతి సరైన టైంను ఫిక్స్ చేసుకొని అదే సమయానికి రోజు నిద్రపోవడం ద్వారా మీరు ఈ సమస్య నుంచి కాస్తా ఉపశమనం పొందవచ్చు. అలాగే సరైన సూర్యరశ్మి పొందడం, పెద్ద శబ్ధాలు వినడం, మొబైల్ లేదా టీవీని ఎక్కువగా చూడడాన్ని తగ్గించండి. అధిక ఒత్తిడి అనేది ముఖ్యంగా మైగ్రేన్‌ను పెంచుతుంది, కాబట్టి ఈ సమస్యను తగ్గించుకునేందుకు యోగా, ధ్యానం, లోతైన శ్వాసను తీసుకోవడం ప్రయత్నించండి. వీటితో పాటు సరైన సమయంలో తినడం అలవాటు చేసుకోండి, ఆకలి పెట్టుకొని ఎక్కువ సమయం ఉండకండి. అలాగే ప్రాసెస్ చేసి ఆహారానికి

## బీజేపీ ఎలక్షన్ ఇంచార్జ్ త్రిలోక్ ఆధ్వర్యంలో
# 17వ వార్డులో ప్రచారం



**చెన్నూర్ ఫిబ్రవరి 06 (నినాదం)** చెన్నూరు మున్సిపాలిటీ లోని 17వ వార్డు బీజేపీ అభ్యర్థి షఫీ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీజేపీ ఎలక్షన్ ఇంచార్జీ త్రిలోక్..జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్.. జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఫ్యాటీ లివర్ కాదు.. ఇది కూడా సమస్యే

చాలా మంది లావ్‌గా ఉన్న వారికి మాత్రమే ఫ్యాటీ లివర్ సమస్యలు వస్తాయనుకుంటారు. కానీ మీకు తెలియని అసలు విషయం ఏమిటంటే మీరు సన్నగా ఉండి, సాధారణ బరువు ఉన్న కూడా మీకు ఫ్యాటీ లివర్ సమస్య ఉంటుంది. దీనినే వైద్య పరిభాషలో లీన్ లివర్ డిసీజ్ అంటారు. ప్రస్తుతం చాలా మందిలో ఈ వ్యాధి పెరిగిపోతుంది. అయితే బెల్లీ ఫ్యాట్ లేదా ఆల్కహాల్ అలావాటు లేని వారికి కూడా ఇప్పుడు ఈ ఫ్యాటీ లివర్ వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కానీ ఈ వ్యాధి పెరగడానికి కారణాలు ఏంటి, దీని లక్షణాలు ఎలా ఉంటాయో తెలుసుకుందాం.

**లీన్ లివర్ డిసీజ్ అంటే ఏమిటి?**
లీన్ లివర్ డిసీజ్ (ాణ) అనేది ఫ్యాటీ లివర్ వ్యాధిని సూచిస్తుంది. ఇది గ్రేడ్ 1 లేదా 2 ఫ్యాటీ లివర్ ద్వారా వర్గీకరించబడిన పరిస్థితి, సాధారణ దీవీ× ఉన్నవారు మద్యం తాగకపోయినా, లేదా కొద్దిగ మద్యం తాగిన వారిలో ఈ లీన్ లివర్ వ్యాధి సంభవిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## ఎస్ అండ్ పీసీ సిబ్బందిది
# సమస్యలు పరిష్కరించాలి

**-చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కు అర్జీ-2 ఉద్యోగుల వినతి**



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 07(నినాదం):** సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షలో కీలకంగా వ్యవహారిస్తున్న ఎస్ అండ్ పీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం అర్జీ-2 ఏరియా సెక్యూరిటీ సిబ్బంది చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. సంస్థలో నూతన నియమకాలు చేపట్టి సెక్యూరిటీ సిబ్బంది సంఖ్యను పెంచాలని, డిపార్ట్మెంట్ కు చెందిన మెటీరియల్ నాణ్యమైనవి వెంటనే సరఫరా చేయాలని, సెక్యూరిటీ సిబ్బంది ఎలక్షన్ డ్యూటీ కి వెళ్ళిన కాలాన్ని ఆన్ డ్యూటీ గా పరిగణించాలని, ఖాళీలతో సంబంధం లేకుండా జమేదార్ ప్రమోషన్లు టైం బాండ్ ప్రకారం చేపట్టాలని వంటి పలు డిమాండ్లను వినతి పత్రంలో కోరారు. అనంతరం ఏరియా సెక్యూరిటీ ఆఫీసులో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజును ఉద్యోగులు శాలువాతో ఆత్మీయంగా సన్మానించారు. సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్ అరుకాల శ్రీనివాస్, దొంతుల లచ్చయ్య, మామిడాల శ్రీహరి, సిహెచ్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# రెండవ వార్డులో బిఆర్ఎస్ ప్రచారం జోరు

## 2వ వార్డులో విస్తృత ప్రచారం.. బీఆర్ఎస్‌కు ఓటేయండి అభివృద్ధికి సహకరించండి





**చెన్నూర్ ఫిబ్రవరి 05 (నినాదం):** 2 వ వార్డు ప్రచారంలో బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో నిలిచిన షమీం సుల్తానా దిల్షాద్ గురువారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయనకు స్థానిక వార్డు ప్రజలు బ్రహ్మరథం పెట్టారు. ఈ సందర్భంగా షమీం సుల్తానా దిల్షాద్ గతంలో బిఆర్ఎస్ పార్టీ ద్వారానే అభివృద్ధి చెన్నూర్ పట్టణంకి అభివృద్ధి చెందింది ఇప్పుడు మళ్లీ గతంలో ఆగిన అభివృద్ధి పనులు జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**ఎమ్మెల్యే బాల్క సుమన్ నాయకత్వంలో...**
చెన్నూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుండే అని ఇప్పుడు జరిగే పమున్సిపల్ ఎన్నికలలో చెన్నూర్ మున్సిపల్ కార్యాలయం పై ఎగిరే జండా టిఆర్ఎస్ పార్టీ దే అని ఆయన అన్నారు.. 2 వ వార్డు ప్రజలకు అందగా ఉంటా అన్న అని పిలిస్తే నేను ఉన్నాను అంటూ 2 వ వార్డు ప్రజలు అండగా ఉంటాడని ఏ సమయంలో కష్టం వచ్చినా నేను 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని దిల్షాద్ తెలిపారు. పేద ప్రజలకు నేవ చేయడానికి రాజకీయాల్లో వచా అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతదూరమైనా వస్తానని 12 వ వార్డు అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు తెస్తానని ఆయన అన్నారు ప్రజలు ఓటు వేసి భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు.




# 10 వార్డు అభ్యర్థి ప్రచారం జోరు

**హరీష్ రావు సభకు బయలు దేరిన 10 వ వార్డ్ బిఆర్ఎస్ కార్యకర్తలు**



**చెన్నూర్ ఫిబ్రవరి 06 (నినాదం)** 10 వ వార్డు ప్రచారంలో బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా రుద్ర బట్ల సుశీల సంతోష్ బరిలో నిలిచిరు శుక్రవారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు ప్రచారంలో ఆయనకు వార్డు ప్రజలతో మంచి స్పందన వస్తుంది అని తెలిపారు అనంతరం వార్డు వాసులతో కేతనపల్లిలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ హరీష్ రావు సభకు వెళ్లే వాహనాలకు బిఆర్ఎస్ జండా ఊపి పెద్ద ఎత్తున 30 వాహనాలతో వార్డు ప్రజలతో బయలు బేరారూ పదవ అవార్డు అభ్యర్థి రుద్రభట్ల సుశీల సంతోష్ తో కలిసి వార్డు ప్రజలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున క్యాతన్ పెల్లికు తరలి వెళ్లారు.

## 40 ఏళ్ల వయసులో
# మీ డబ్బుతో ఇలా చేయండి!

**రిటైర్మెంట్ తర్వాత మీకు ఎలాంటి ఆర్థిక ఇబ్బంది ఉండదు!**

40 ఏళ్లు.. ఆర్థికంగా చాలా ప్రమాదకరం. మీరు ఇంతకు ముందు కంటే ఎక్కువగా సంపాదిస్తూ ఉంటారు. మీరు ఇంతకు ముందు కంటే ఎక్కువగా ఖర్చు చేస్తుంటారు. స్కూల్ ఫీజులు పెరుగుతాయి, తల్లిదండ్రుల వయస్సు, గృహ రుణాలు అంతులేనివిగా అనిపిస్తాయి. జీవనశైలి అప్‌గ్రేడ్‌లు మీరు గమనించకుండానే వస్తాయి. పదవీ విరమణ సిద్ధాంతపరంగా అనిపించడం మానేసి, అసౌకర్యంగా వాస్తవంగా అనిపించడం ప్రారంభించే దశాబ్దం కూడా ఇదే.మీ జీతం పెరిగితే ప్రతి ఇంక్రిమెంట్‌లో కనీసం సగభాగాన్ని దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టండి. మీ రిస్క్ ప్రొఫైల్ ఆధారంగా చీూ, జూఖీ, ్రూఖీ, డైవర్సిఫైడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ వంటి మార్గాలను ఎంచుకోండి. ఎక్కువ పెట్టుబడి పెట్టడానికి పరిపూర్ణ సమయం కోసం వేచి ఉండకండి. మీ ఆదాయం అత్యధికంగా ఉన్నప్పుడు సరైన సమయం.మీ 40 ఏళ్ల వయసులో కూడా క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌లు లేదా వ్యక్తిగత రుణాలు ఉంటే రిటైర్మెంట్ నాటికి అవి చాలా భారం అవుతాయి. వాటిని వీలైనంత త్వరగా క్లియర్ చేసుకోండి.

## నాసా ఎన్.ఎస్.ఎస్ "లైవ్ ఇన్ ఏ హెల్తీ స్పేస్" పోటీలో
# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రపంచ స్థాయి విజయం

అమెరికా నాసా వారి నేషనల్ స్పేస్ సొసైటీ (చీూ) నిర్వహించిన "లైవ్ ఇన్ ఏ హెల్తీ స్పేస్" డిజైన్ కాంపిటీషన్ 2026లో శ్రీ చైతన్య స్కూల్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా 12 నుండి 18 ఏళ్ల వయస్సు గల విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ పోటీలో, అంతరిక్ష నివాసాల కోసం అగ్రికల్చరల్ మాడ్యూల్ (వ్యవసాయ విభాగం) రూపకల్పన చేయడమే ప్రధాన లక్ష్యం. ఈ పోటీలో ప్రకటించిన మొత్తం 85 బహుమతులలో శ్రీ చైతన్య విద్యార్థులు 7 ప్రపంచ ప్రథమ బహుమతులతో సహా మొత్తం 34 (40%) బహుమతులను కైవసం చేసుకున్నారు. ఇటీవల జరిగిన "రోడ్ మ్యాప్ టు స్పేస్" పోటీలో కూడా ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 10 ప్రాజెక్టులలో 8 ప్రాజెక్టులను సాధించి క్లీన్ స్వీప్ చేశామని డైరెక్టర్ సీమ తెలిపారు. గత 14 ఏళ్లుగా ఈ పోటీల్లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలుస్తున్న ఏకైక సంస్థ ఇదేనని, వ్యక్తిగత లేదా మొత్తం బహుమతుల సంఖ్యలో మరే ఇతర పాఠశాల ఈ స్థాయి ఫలితాలను సాధించలేదని ఆమె పేర్కొన్నారు. బట్టి పట్టే పద్ధతి కాకుండా శ్రీ చైతన్య అనుసరిస్తున్న కాన్సెప్చువల్ టీచింగ్ మరియు ప్రాక్టికల్ ఆధారిత బోధనే ఈ విజయానికి కారణమని సీమ అన్నారు. విజేతలైన విద్యార్థులను, తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను అభినందిస్తూ, ఐఐటి-జెఈఈ, నీట్ వంటి పరీక్షల్లోనే కాకుండా ఏ అంతర్జాతీయ పోటీలోనైనా నంబర్ 1 స్థానం తమదేనని ఈ ఫలితం మరోసారి నిరూపించిందని ఆమె స్పష్టం చేశారు.

# రెప్కో హోమ్ ఫైనాన్స్ క్యూ3 ఫలితాల విడుదల

**-రూ. 15,394 కోట్లకు పెరిగిన రుణ పోర్ట్‌ఫోలియో; మెరుగుపడిన ఆస్తుల నాణ్యత**

**చెన్నై, ఫిబ్రవరి 05, 2026:** రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఫిబ్రవరి 5, 2026న జరిగిన సమావేశంలో డిసెంబర్ 31, 2025తో ముగిసిన మూడవ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ఆమోదించారు. కంపెనీ మొత్తం లోన్ బుక్ గత ఏడాదితో పోలిస్తే 8.8% వృద్ధితో రూ. 15,394 కోట్లకు చేరుకుంది. ఈ పోర్ట్‌ఫోలియోలో 100% రిటైల్ రుణాలు కాగా, ఇందులో గృహ రుణాలు 71.0% మరియు హోమ్ ఈక్విటీ ఉత్పత్తులు 29.0% ఉన్నాయి. విభాగాల వారీగా చూస్తే, జీతమేతర వర్గం 52.9% మరియు జీతం పొందే వర్గం 47.1% వాటాను కలిగి ఉన్నాయి.ఆస్తుల నాణ్యత మెరుగుపడింది; గ్రాస్ ఎన్‌పీఏ (+చీూ) గత ఏడాది రూ. 546 కోట్ల (3.86%) నుండి రూ. 450 కోట్లకు (2.92%) తగ్గింది. నెట్ ఎన్‌పీఏ (చీచీూ) రూ. 213 కోట్లు (1.38%) గా ఉంది. కంపెనీ సుమారు రూ. 359 కోట్ల కేటాయింపులను (జూతీశీ-జఱంంఱశీం) కలిగి ఉంది మరియు స్టేజ్-3 ఆస్తులపై 53% కవరేజ్ రేషియోను నిర్వహిస్తోంది.ఆర్థికంగా, ఈ త్రైమాసికంలో రుణ మంజూరీలు 35% వృద్ధితో రూ. 1,087 కోట్లకు, మరియు పంపిణీలు (ఛఱంంబతీంవ-ఎవత్ం) 40% వృద్ధితో రూ. 1,064 కోట్లకు చేరుకున్నాయి. మొత్తం ఆదాయం రూ. 457 కోట్లు కాగా, నికర వడ్డీ ఆదాయం 5% వృద్ధితో రూ. 208 కోట్లుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో నికర లాభం రూ. 109 కోట్లు మరియు రుణ స్ప్రెడ్ 3.8% గా ఉంది. కంపెనీ మూలధన సమృద్ధి నిష్పత్తి (ఖజూఖశ్రీ-ాంవనఖఎం -ఫఅశీ) 37.22% గా ఉంది, ఇది నిబంధనల ప్రకారం ఉండాల్సిన 15% కంటే చాలా ఎక్కువ.డిసెంబర్ 31, 2025 నాటికి, కంపెనీకి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ మరియు మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో 205 శాఖలు మరియు 31 శాటిలైట్ సెంటర్లు ఉన్నాయి. ఇతర వివరాల కోసం చెన్నైలోని కార్పొరేట్ కార్యాలయంలో కంపెనీ సెక్రటరీ మరియు కంప్లయన్స్ ఆఫీసర్ మిస్టర్ అంకుష్ తివారీని సంప్రదించవచ్చునని కంపెనీ తెలిపింది.

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా



**మంథని ఫిబ్రవరి 6( నినాదం):** గ్రామ అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తానని పోతారం గ్రామ సర్పంచ్ ఎడ్ల ఆదిత్య పేర్కొన్నారు. శుక్రవారం మంథని మండలం పోతారం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన భూమి పూజను సర్పంచ్ ఆదిత్య నిర్వహించారు. తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంజూరు అయినటువంటి పంచాయతీ భవనానికి భూమి పూజ నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాభివృద్ధికి నిత్యం చేస్తానని ఆయన తెలిపారు. గ్రామస్తులే నా దేవుళ్ళు, పంచాయతీ అభివృద్ధి నా ముఖ్యమని సర్పంచ్ ఆదిత్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి వెంకటస్వామి, పాలకవర్గ సభ్యులు దాసరి సతీష్, దాసరి ఈశ్వరి, వీణ , కుమార్, ఈసంపల్లి బాపు, బండి లిరిష్, సంతోష్, మహేందర్, నారాయణ, భూపతి, నరేష్, దాసరి రాములు, ముక్తేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారుల అదృష్టాన్నే మార్చేసింది



రూ.1 లక్ష పెట్టుబడిపై రూ.78 లక్షలు! భారతీయ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడిదారులు ఎల్లప్పుడూ మల్టీబ్యాగర్ రాబడిని అందించగల స్టాక్‌ల కోసం వెతుకుతూ ఉంటారు. ఈ సందర్భంలో తంగమాయిల్ జ్యువెలరీ కీలక పాత్ర పోషించింది.శుక్రవారం కంపెనీ షేర్లు బలమైన ర్యాలీని చూశాయి. ఇది పెట్టుబడిదారుల ఉత్సాహాన్ని పెంచింది. గణాంకాల విషయానికొస్తే, ఈ స్టాక్ దాదాపు 10% పెరిగి రూ.3491.80 గరిష్ట స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా ఈ స్టాక్ గత 10 సంవత్సరాలలో పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది. రూ.1 లక్ష పెట్టుబడి రూ.78 లక్షలకు పైగా పెరిగింది. కంపెనీ పెట్టుబడిదారులకు బహుళ-బ్యాగర్ రాబడిని ఎలా అందించిందో తెలుసుకుందాం.

**రూ.లక్ష పెట్టుబడి రూ. 78 లక్షలు:**
తంగమయిల్ జ్యువెలరీ షేర్లు దీర్ఘకాలికంగా అద్భుతమైన రాబడితో పెట్టుబడిదారులను ఆశ్చర్యపరిచాయి. ఫిబ్రవరి 2016లో కంపెనీ షేర్ల ధర దాదాపు రూ.89.37గా ఉంది. ఆ సమయంలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారుడు దాదాపు 1,118 షేర్లను పొందేవాడు. తదనంతరం జూలై 2023లో కంపెనీ 1:1 బోనస్ షేరు ఇష్యూను ప్రకటించింది. ప్రతి పెట్టుబడిదారుడు తన వద్ద ఉన్న ప్రతి షేర్‌కు ఒక బోనస్ షేరును అందుకున్నాడు. దీనితో షేర్ల సంఖ్య 2,236కి పెరిగింది. ఫిబ్రవరి 6, 2026 నాటికి, కంపెనీ స్టాక్ ధర రూ.3,491.80కి చేరుకుంది. ఈ 2,236 షేర్ల మొత్తం విలువ దాదాపు రూ.78.07 లక్షలు. ఈ పెట్టుబడి మల్టీబ్యాగర్‌కు బలమైన ఉదాహరణగా నిలిచింది.

స్టాక్ మార్కెట్లో కంపెనీ పరిస్థితి
శుక్రవారం బిఎస్ఇలో కంపెనీ షేర్లు బలమైన ర్యాలీని చూశాయి. రోజు చివరిలో కంపెనీ షేర్లు 6.31% లేదా రూ.200.25 పెరిగి రూ.3374.65 వద్ద ముగిశాయి. ఇంట్రాడే గరిష్ట ధర రూ.3,491.80. ఈ కాలంలో కంపెనీ 52 వారాల గరిష్ట ధర రూ.4,138.15. 52 వారాల కనిష్ట ధర రూ.1,526.45.

# భక్తిశ్రద్ధలతో ఎమ్మెల్యే మర్రి ప్రత్యేక పూజలు



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 6 (నినాదం) :** అలియాబాద్‌లోని రత్నాలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, సుభిక్షత కోసం పూజలు నిర్వహించడం జరిగిందని, దేవాలయ అభివృద్ధికి రత్నాలయ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ట్రస్ట్ ప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలోని ఎన్నికలు జరిగే ప్రాంతాలలో..
# మద్యం కల్లు దుకాణాల మూసివేత



**జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశం**

**మేడ్చల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి6 (నినాదం):** మున్సిపాలిటిలు, మున్సి పల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతల పల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సి పాలిటీలలో ఈ నెల 11న పోలింగ్, 13న కౌంటింగ్ నిర్వహిస్తున్నందున సంబంధిత మున్సిపాలిటి పరిధిలో మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు చింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో ఈ నెల 11న పోలింగ్, 13న కౌంటింగ్ ఉన్నందున ఆయా మున్సిపాలిటీల పరిధిలో మున్సిపల్ ఎన్నికలు ముగియడానికి నిర్ణయించిన సమయానికి 48 గంటల ముందు పోలింగ్ ప్రాంతాలలో మద్యం, కల్లు దుకాణాల మూసివేయాలని, స్వేచ్ఛ, పారదర్శకంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి తగిన సహాయ సహాకారం అందించాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశించారు. నిబంధనల ఉల్లంఘన, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్

**సంతోషం వ్యక్తం చేసిన స్థానికులు**



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 6(నినాదం) :** మల్కాజిగిరి డివిజన్ బజరంగ్ స్టోర్స్ వద్ద విష్ణుపురి కాలనీలో శుక్రవారం 24 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు, తదితర అభివృద్ధి పనులను మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో వాసులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో వున్న సమస్యలను పరిష్కరించడం పై సంతోషం వ్యక్తం చేస్తూ, అడిగిన వెంటనే పనులు చెప్పట్టిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ మల్కాజిగిరి డివిజన్ పరిధిలో ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని, ప్రజలు మిగిలిన రోడ్లు ఏమైనా వుంటే వెంటనే తన దృష్టికి తీసుకు వస్తే సత్వరమే అధికారుల ద్రుష్టి కి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జి.హెచ్.ఎం.సి ఏ.ఈ నవీన్, రమేష్, ఏ. జి. కే మూర్తి, కిషన్, ప్రసాద్, రవి, నందు, వేణు గోపాల్ యాదవ్, మాధవ్, నాని తదితరులు పాల్గొన్నారు.

### వాసవి కన్యకాపరమేశ్వరి శ్రీ వాసవీ
# మాత అమ్మవారికి కుంకుమార్చన




**అల్వాల్, ఫిబ్రవరి 6 (నినాదం) :** ఓల్డ్ అల్వాల్ లోని వాసవి మాత టెంపుల్ (ఐస్ ఫ్యాక్టరీ) రోడ్డులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకం, సహస్ర నామార్చణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్వాల్ లో వైశాఖ శుద్ధ ఏకాదశి నాడు అమ్మవారిని ప్రతిష్టించి ఆరోజు నుండి నిత్యం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తున్నామని, ప్రతి శుక్రవారం అమ్మవారికి సహస్ర నామార్చణ ,అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.అలాగే టెంపుల్ అభివృద్ధి కోసం పక్కనే 300 గజాల స్థలం తీసుకున్నామని దానికి భక్తులు, దాతలు సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాండురంగ శర్మ,ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆనంద్ బాబు,జగ్గయ్య,వీరేశం,రమేష్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### మచ్చ బొల్లారంలో సీసీ రోడ్డు పనులకు
## శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్



**అల్వాల్, ఫిబ్రవరి 6 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ లో 31 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు మచ్చ బొల్లారం డివిజన్ జి ఎస్ ఆర్ కాలనీ లో 12 లక్షల రూపాయల వ్యయంతో, న్యూ బంజారా ఎంక్లేవ్ లో 19 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని తెలిపారు.ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జి ఎస్ ఆర్ కాలనీ అధ్యక్షులు రూపేష్,నాగేష్ యాదవ్,మహిపాల్ రెడ్డి,రమేష్, న్యూ బంజారా ఎంక్లేవ్ కాలనీ ప్రెసిడెంట్ శివ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,వాసి రాజు,వెంకట్రామి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసరావు,మహేందర్ రెడ్డి స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**జవహర్ నగర్, ఫిబ్రవరి 6(నినాదం):** గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది.ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధి యాప్రాల్లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన కథనం ప్రకారం... యాప్రాల్ ప్రాంతంలోని ఓ వైన్ షాప్ సమీపంలో నిస్సాహాయస్థితిలో మగవ్యక్తి పడి ఉన్నాడని స్థానికులు100కు డయల్ చేసి చెప్పారు. వెంటనే ఘటన స్థలానికి వెళ్ళిన పోలీసులు పరిశీలించగా అప్పటికే మృతి చెంది కనిపించాడు. చనిపోయిన వ్యక్తి సుమారు50-55ఏళ్ళ మధ్య వయసు కలిగి ఉంటాడని తెలిపారు.మృతదేహాన్ని గాంధీ దవాఖానాకు తరలించారు. వివరాలకు అడ్మిన్ ఎస్సై రాము 8712662103సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ శివ సాయి ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ షాపును ప్రారంభించిన కేఎం ప్రతాప్

**వినియోగదారుల మన్ననలను పొందాలని**
**షాప్ యజమానికి కే యం ప్రతాప్ సూచన**





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భాగ్యలక్ష్మి కాలనీ, సుచిత్ర రోడ్లో, శ్రీ శివ సాయి ఎంటర్ప్రైజెస్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ నూతన షాప్ ను రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, యువత ప్రభుత్వ ఉద్యోగాల గురించి వేచి ఉండకుండా స్వయం ఉపాధిని నిలకొల్పు కోవాలన్నారు. వినియోగదారుల మన్ననలను పొందితేనే వ్యాపార అభివృద్ధి సత్వరము జరుగుతుందని ఈ సందర్భంగా కె.ఎం ప్రతాప్ సూచించారు. శ్రీ శివ ఎంటర్ప్రైజెస్ ప్రోప్రైటర్ అవధూత గౌరవను అభినందించారు. ఈ కార్యక్రమంలో అవధూత గోపాల్, ఎరువ శంకరయ్య, పెద్ది మల్లేశం, మన్నె సత్తయ్య, ఈసీఐఎల్ నరసింహ,గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, బాసు పల్లి బాలకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయాలు కాదు
## ప్రజా శ్రేయస్సు నా లక్ష్యం

**కార్పొరేటర్ శాంతి సాయిజెన్**



**కాప్రా, ఫిబ్రవరి 6 (నినాదం) :** నాచారం సర్కిల్ నాచారం డివిజన్ రైతు బజార్ లోని బోర్ కొద్దీ రోజుల క్రితం పాడవడం జరిగింది నీళ్లు లేక మార్కెట్ వాసులు కూరగాయల వ్యాపారస్తులు అలాగే బస్తీ దవఖాన కు వచ్చే వారు మరియు డాక్టర్లు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. హైదరాబాద్ మొత్తంలో ఎక్కడ కూడా బోర్వెల్ రిపేర్లు చేయడం కానీ మెయింటైన్ చేయడం కానీ జిహెచ్ఎంసి చేయడం లేదు. అందువల్ల కార్పొరేటర్ సొంత ఖర్చులతో చేయిస్తానని హామీ ఇచ్చి చేయించడం జరిగింది. మార్కెట్లోని వ్యాపారస్తులు అందరూ కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. లక్ష్మణ్, కిట్టు, మూర్తి, దయానంద్, కిషోర్, రమేష్, వేణు, తరుణ్, నిర్మల, రాము, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు
## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కాప్రా, ఫిబ్రవరి6 (నినాదం) :** నాచారం సర్కిల్ మల్లా పూర్ డివిజన్ పరిధిలో 3 కోట్ల 74 లక్షల రూ పాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొ రేటర్ పన్నా ల దేవేందర్ రెడ్డిలు. శక్తిసాయి నగర్, దత్తాత్రేయ నగర్, గోకుల్ నగర్, సూర్యనగర్ కాలనీల్లో 156 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులు, భవాని నగర్, ఎస్వీ నగర్, కెఎల్ రెడ్డి నగర్, అన్నపూర్ణ కాలనీల్లో 140 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులు, బ్రహ్మపురి కాలనీ, మల్లాపూర్, మల్లికార్జున్ నగర్, బాబానగర్ కాలనీల్లో 78 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులు. నాచారం సర్కిల్ డి ఈ ఉమా మహేశ్వరి, ఏఈలు సూరజ్, స్పం దన, వర్క్ ఇన్స్పెక్టర్ లు భిక్షపతి, రామారావు పాల్గొన్నారు.

### కార్పొరేట్ సంస్థలు సహకరిస్తేనే
# ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి

**అత్తాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత**



**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 6 (నినాదం) :** కార్పొరేట్ సంస్థలు సహకరిస్తేనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి జరుగుతుందని అత్తాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అత్తాపూర్ లో నూతనంగా నిర్మించిన నాలుగు అదుపు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు మానవీయ కోణంలో స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహకారం చేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలు బాగుపడతాయని ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ రౌండ్ టేబుల్ ఇండియా సంస్థల వారిని ప్రశంసిస్తూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధిలో మీరు మరింత భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ హెడ్ కేదార్ కస్తూరి, నాగలక్ష్మి లు మాట్లాడుతూ మేము చేసే సహాయానికి విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఫలితాలు ఉంటాయని మీరు సాధించే ఫలితాలను బట్టి భవిష్యత్తులో మేము మీకు అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు, పిల్లల సాంస్కృత కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి, కార్యక్రమం ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ రౌండ్ టేబుల్ ఇండియా ప్రతినిధులు గౌరవ్ గార్గ్, ఫణీంద్ర, నిర్మల్ ఉప్పుగండ్ల, ఐశిక్ బట్టాచార్య, చైతన్య చిన్నం, అభిషేక్ తేగిరే ల తో పాటు పాఠశాల డబ్ల్యూ ఏ పి సి చైర్మన్ వాణి, పి ఆర్ టి యు రాజేంద్రనగర్ మండలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస సాగర్ పాఠశాలఉపాధ్యాయులు,రజియా బేగం, సాయిప్రసాద్, సుజాత, రోజారాణి, జ్యోతి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

### కే ఎం పండు మెమోరియల్ ప్రభుత్వ ఒకేషనల్
# జూనియర్ కళాశాలలో నీటి ఎద్దడి నివారణ

**సబ్మెర్సిబుల్ మోటర్ ను సమకూర్చిన జేఈటిఈఎల్ కంపెనీ**






**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (నినాదం) :** కె ఎం పాండు మెమోరియల్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల కుత్బుల్లాపూర్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ కళాశాలలో తీవ్రమైన త్రాగునీటి ఎద్దడి ఏర్పడింది. తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని, వెలుగు ఎడ్యుకేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నారాయణ రావు నీటి ఎదుటి నివారణకు కావలసిన ఆర్థిక సహాయం కోసం ఆయన ఎంతగానో శ్రమించారు. చివరకు నారాయణరావు చేసిన కృషి ఫలితంగా జేఈటిఈఎల్ కంపెనీ యాజమాన్యం కేఎం పాండు మెమోరియల్ ప్రభుత్వం ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఏర్పడిన త్రాగునీటి సదుపాయం కల్పించేందుకు ముందుకు వచ్చారు. నారాయణరావు నేతృత్వంలో జే ఈ టి ఈ ఎల్ కంపెనీ వారి సహకారంతో కళాశాల ప్రాంగణంలో సబ్మిర్సబుల్ పంప్ ఏర్పాటు చేశారు.అవసరం అయిన పైప్ లైన్ నిర్మాణం ,రెండు వేల లీటర్ల నీటి ట్యాంకును పూర్తి సదుపాయాలు తో ఏర్పాటు చేశారు.ఈ సేవా కార్యక్రమం ద్వారా కళాశాలలో చదువుతున్న 926 విద్యార్థిని విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి త్రాగునీటిని నిరంతరం పొందుతారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ షేక్ మైమూన్, అధ్యాపకుల బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు జేఈటి ఈ ఎల్ కంపెనీ యాజమాన్యానికి, ఈ సహాయానికి కారణం అయిన శ్రీ వెలుగు ఎడ్యుకేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నారాయణరావు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యా సంస్థల అభివృద్ధి పట్ల వారు చూపుతున్న సేవా దృక్పథం ఆదర్శనీయం అని కొనియాడారు.

# సీఎం బహిరంగ సభ సందర్బంగా ట్రాఫిక్ మళ్లింపు

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్**



**వికారాబాద్, ఫిబ్రవరి 6(నినాదం):** నేడు నిర్వహించే ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను పురస్కరించుకొని దోమ మండల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ తెలిపారు. సభకు వచ్చే రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు తిమ్మాయపల్లి ఊట్పల్లి మీదుగా పరిగికి వెళ్లే ప్రధాన రహదారిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో దోమ నుండి పరిగి మరియు గడిసింగపూర్ వైపు వెళ్లే ప్రయాణికులు బాస్ పల్లి, బొంపల్లి మీదుగా ఉన్న ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచించారు. అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా, భద్రతా కారణాల దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయానికి వాహనదారులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. పరిగి నుండి దోమ వెళ్లే వారు కూడా ఇదే మార్గాన్ని అనుసరించాలని ఆమె చెప్పారు.

### పనికోసం
## వెళ్లిన వ్యక్తి అదృశ్యం

**పిఎస్ లో ఫిర్యాదు చేసిన భార్య**



**జవహర్ నగర్, ఫిబ్రవరి6 (నినాదం):** పనికోసమని ఇంటి నుంచి బయటకు వెళ్ళిన ఓ వ్యక్తిఅదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ హెచ్ వో సైదయ్య తెలిపిన కథనం ప్రకారం...జవహర్ నగర్ లోని సీపీఐ కాలనీలో సంధ్యాకుమారి, భర్త అజిత్ కుమార్ కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అజిత్ కుమార్ ఇటీవల నగరానికి వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 5న పనికోసమని సికింద్రాబాద్ కు వెళ్ళిన అజిత్ కుమార్(30) తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు సంధ్యాకుమారి జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# సీసీ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**



**కాప్రా, ఫిబ్రవరి 6 (నినాదం ) :** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీ వాసులు సీసీ రోడ్డు మంజూరుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన కృతజ్ఞతలు తెలిపారు. ఈసీ నగర్ రూ 58 లక్షలు, డీసీ కాలనీ రూ 44 లక్షలు, శ్రీ సాయి గణేష్ నగర్ రూ 24 లక్షలు మంజూరుతో కాలనీ వాసుల రాకపోకలు సులభమవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని వారు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే చొరవకు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కాలనీ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌడ్, ఒడయ్య, రవి దప్పుగిరి, కాసుల అనంత్ రాజ్, సతీ రెడ్డి, కోలా నరేష్, వేణుగోపాల్ రెడ్డి, ప్రసాద్, బిక్షపతి, పద్మిని, బొడిగే రాజు, కడియాల బాబు, శ్రీకాంత్ రెడ్డి, పి. మోహన్ మూర్తి, కె. రమణ్ కుమార్, బాల్‌రాజ్, మల్లేష్, శేఖర్, ప్రసాద్, రామకృష్ణ రెడ్డి, నరసింహ రెడ్డి, నరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలపై డిసి కృష్ణమోహన్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**రాజేంద్రనగర్ ఫిబ్రవరి6 (నినాదం):** కాలనీ సమస్యలపై జిహెచ్ఎంసి నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డిని కలిసి సమస్యల గురించి తెలియజేసిన టిఆర్ఎస్ నాయకులు. శుక్రవారం జిహెచ్ఎంసి నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డితో టిఆర్ఎస్ నాయకులు కలిసి గత మణికొండ మున్సిపాలిటీ పాలక వర్గం ప్రజలచే ఎన్నుకోబడి ఐదు సంవత్స రములు ఏలుబడి ప్రజలకు మేలు చేసినది ఏమియు లేదని, నిమ్మ కు నీరెత్తినట్లు గమ్మున ఉండడం పరిపాటి కాగా, రోజులు గడపడం మినహా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయనకు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు సీతారాం దూళిపాళ్ల మాట్లాడుతూ పుప్పాలగూడ గ్రామ పంచాయతీ సమయములో అరవై గజాల స్థలం బలహీన వర్గాల ప్రజలకు పట్టాలు కేటాయించడం, ప్రక్కనే రాజీవ్ గృహకల్ప సముదాయం కట్టడం జరిగినది. ఆ పక్కనే ఖాళీ స్థలం ఉండడంతో ఇండ్లకు కట్టుకున్న వారికి , రాజీవ్ గృహకల్ప నివాసితులకు ఇప్పటి వరకు నెమలి నగర్ లో ఇంటి నంబర్ కేటాయించక పోవడం పట్ల ప్రజా ప్రతి నిధుల, మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారన్నారు. ఇంటి నంబర్ కేటాయించకుండా, ఆస్తి పన్ను వసూలు చేయకుండా వదిలేశారన్నారు పుప్పాలగూడ పరిధి బాలాజీ నగర్, పి.వీ నరసింహా రావు పార్కులో అసంపూర్తిగా సమకూర్చిన ఆట పరికరాల వలన పిల్లలు గాయాల పాలవుతున్నారని వాపోయారు. పర్యవేక్షణ నిర్లక్ష్యం వలన చెత్తా చెదారముతో నిండి వున్నదని, చెట్లు నాటించి సుందరీకరణ చేయాలని ప్రజల కోరుతున్నారు. రోడ్స్, ప్లాంటేషన్ శానిటేషన్ పనుల గురించి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ అధికారి హేమంత్ బోర్ఖడే ను కలవడానికి స్థానిక బి ఆర్ ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, రూపా రెడ్డి, యాలాల కిరణ్, సుమనలిని, భాను చందర్, శ్రీధర్, బాబు రావు, చెరుకూరి బాలాజీ, మంజు, దేవి ప్రియ, హీరు సింగ్, సాగర్, శేఖర్ లు వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసి అన్ని విషయాలను వివరించడం జరిగినది, డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# కుటుంబ సభ్యులతో బిజెపి నేత జనార్ధన్ రెడ్డి వినూత్న ప్రచారం

### అభివృద్ధి జరగాలంటే అది బిజెపి తోనే సాధ్యం



జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం) : దేశభక్తి ఉన్న ప్రతి ఒక్కరు బిజెపి పార్టీకి ఓటు వేస్తారని ప్రచార ఆర్భాటాలు లేకుండా కేవలం కుటుంబ సభ్యులతో కలిసి పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్ల ను కోరుతూ ఇంటింటా ప్రచా రం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న నాయకుడు పత్తి జనార్ధన్ రెడ్డి. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనార్ధన్ రెడ్డి కేవలం తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ బిజెపికి ఓటు వేయాలని ఆయన వేడుకుంటున్నారు. కేంద్రం నిధులతోనే రాష్ట్రం ముందుకు వెళుతుందని రేషన్ బియ్యం నుండి మొదలుకొని ప్రతి సంక్షేమ పథకంలో అధిక శాతం కేంద్రం వాటా ఉంటుందని ఆయన తెలిపారు. నిజాయితీ గల ప్రతి పౌరుడు భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు కోరడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. మాకే కాదు మున్సిపల్ పరిధిలో నిలబడిన బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో పట్టణం అభివృద్ధి చెందుతుందని వారు వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. వీరి ప్రచారానికి మద్దతుగా బిజెపి నేత యంసాని సమ్మయ్య మద్దతు తెలుపుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వీరి ప్రచారాన్ని చూస్తున్న పట్టణ ప్రజలు నాయకుడు అంటే ఇలా ఉండాలి అని చర్చించుకుంటున్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి అనుచిత వాక్యలను తీవ్రంగా ఖండించిన వెలమ సంఘం

### పద్మనాయక వెలమ సంఘం,ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### వెలమ సంఘంజిల్లా అధ్యక్షులు జువ్వాడి వేణుగోపాల్ రావు




కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం) : రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి వెలమల జాతిని అసభ్య కర మాటలు అనడం సమంజసం కాదని పద్మనాయక వెలమ సంఘంజిల్లా అధ్యక్షులు జువ్వాడి వేణుగోపాల్ రావు అన్నారు. శుక్రవారం రోజున పద్మనాయక కల్యాణమండపం లో ఉపాధ్యక్షులు గంఢ్ర సంపత్ రావు, కార్యదర్శి చీటి ప్రకాష్ రావు తో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, సిఎం రేవంత్ రెడ్డి గురువారం రోజున చొప్ప దండి, మండలం గుమ్లాపూర్ లో ప్రజా పాలన అభివృద్ధి సభ లో వెలమ కులాన్ని కించపరిచే విధంగా అనుచిత వాక్యాలు చేయడం బావ్యం కాదన్నారు. వెలుమ కులం లో కుడా కాంగ్రెస్ అభి మానులు, పార్టీ నాయకులు ఉన్నారని, ఒక వ్యక్తి కేసిఆర్ పై కోపం తో మొత్తం వెలుమ జాతిని దుషించడం మంచిది కాదని హితావు పలికారు. ఈ లాంటి పరిణామాలు మళ్ళీ పునరావృతం అయితే వెలమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్, గీతాభన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వనికి, సిఎం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మం లో బోయినిపెల్లి భూపతి రావు, నిమ్మ నేని భీంరావు,వాల శంకర్ రావు, జువ్వాడి అనిల్,చిట్నీని మోహన్ రావు.జూపెల్లి మాధవరావు, జోగినిపెల్లి రాజగోపాల్ రావు,సాల్లేపాటి వేణుగోపాల్ రావు,శ్రీపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య




జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం) : అత్తింటి అదనపు కట్నపు వేధింపులు భరించలేక ఓ వివాహిత మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కరీంనగర్ జిల్లాలో చోటుచేసుకుంది. ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామానికి చెందిన కన్నూరి కళ్యాణి(30) అనే మహిళ కు కిషన్ తో వివాహం జరిగింది. కొన్ని సంవత్సరాలపాటు సజావుగా ఉన్న ఆ సంసారంలో అదనపు కట్నం తేవాలని భర్త కిషన్, మామ మల్లయ్య తోపాటు కుటుంబ సభ్యులు రెండు లక్షల రూపాయల అదనపు కట్నం తీసుకురావాలని వేధింపులకు గురి చేశారు. ఆ వేధింపులు తట్టుకోలేక కుటుంబ సభ్యుల వల్ల తీవ్ర మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

### గత పాలకుల సమర్థత వల్లే అంతర్గత రోడ్లు అభివృద్ధి జరుగలేదు

### విస్తృత ప్రచారం చేస్తున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం) : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాల్దిందిగా కోరుతున్నారు. 62,17,8 డివిజన్ల లో నాగసముద్రం సంధ్య,జక్కుల నాగరాణి,బండి మమత లకు మద్దతుగా గడప గడపకూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు.రాబోయే రోజుల్లో ఇంకా అనేక పథకాలు అమలులోకి వస్తాయని అభివృద్ధి చేసి చూపిస్తామని గతంలో బిఆర్ఎస్ పాలకవర్గం అవినీతికి పాల్పడిందని బీజేపీ నాయకులు మాయమాటలు చెప్పడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని పేర్కొన్నారు. ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని నరేందర్ రెడ్డి అన్నారు.

# కోడ్ ఉల్లంఘనలపై కన్ను..

### పట్టణమంతా ప్రత్యేక బృందాల నిఘా

| No. | Name of the Municipality | Name of the Team (FST/SST) | Name of the Team Member & Contact Details |
|---|---|---|---|
| 1 | METPALLY | SST | E. KANTHAIAH R.I (Revenue), 9490528846 |
| 2 | METPALLY | SST | B. SRINIVAS C.C (IKP), 9652404846 |
| 3 | METPALLY | FST | K. UMESH R.I (Revenue), 9440666593 |
| 4 | METPALLY | FST | B. RAMESH G.P.O (Revenue), 9491950701 |
| 5 | METPALLY | FST | KRISHNAM RAJU CONISTABLE (POLICE ) 9652051510 |

మెట్‌పల్లి, ఫిబ్రవరి 6 (నినాదం): ఎన్నికలను నిబంధనల ప్రకారం, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలో ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో అనుమతి లేకుండా నిర్వహించే సభలు, ర్యాలీలు, అలాగే పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు ఎక్కడైనా గమనించిన పక్షంలో ప్రజలు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, ఇందుకోసం ఏర్పాటు చేసిన ఫిర్యాదు నెంబర్లకు కాల్ చేసి సహకరించాలని కోరారు.

# ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోండి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం) : మహిళలు, పిల్లల సంక్షేమానికి, అభివృద్ధికి శుక్రవారం సభ ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండలం తిరుమలపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల సంక్షేమానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని సర్కారు ఆసుపత్రిలో నిర్వహించే ఆరోగ్య మహిళ ద్వారా ముందస్తుగా వ్యాధులను గుర్తించి నయం చేయించుకోవచ్చని అన్నారు. శుక్రవారం సభలోను మహిళలు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చని సూచించారు. శుక్రవారం సభ ద్వారా మహిళల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శిశువుల సంరక్షణ, పిల్లల సంపూర్ణ ఎదుగుదలకు పోషకాహారం, వైద్య న్యాయ సలహాలు వంటివి వివరిస్తున్నామని అన్నారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ లో డబ్బు వృధా చేసుకోవద్దని సూచించారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది ఇంటికి సైతం మాత్రలు తెచ్చి ఇస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించడం ద్వారా చదువుతోపాటు పోషణ పై దృష్టి సారిస్తారని అన్నారు. లోప పోషణను నివారించేందుకు అంగన్వాడీలో అన్ని చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు నాలుగుసార్లు ఏ.ఎన్.సి పరీక్షలు, ఖరీదైన టీపా స్కానింగ్ వంటివి ఉచితంగా చేసి మందులు అందజేస్తారని తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని కోరారు. తిరుమలాపూర్ గ్రామంలో ప్రభుత్వ వైద్య సేవలను ఎక్కువ శాతం మంది వినియోగించుకోవడం మంచి విషయమని తెలిపారు. గ్రామంలో 30 సంవత్సరాల దాటిన వాళ్లు 800 మంది ఉండగా 127 మంది బీపీ మందులు, 58 మంది షుగర్ గోలీలు ప్రభుత్వ ఆసుపత్రి నుండి స్వీకరిస్తున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన ఇద్దరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయ్యారని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, తహసీల్దారు రాజేశ్వరి, గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్, ఉపసర్పంచ్ కట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# అందరి చూపు బోనగిరి దంపతుల వైపే

### నిస్వార్థ నేత బోనగిరి జ్యోతి శ్రీనివాస్

### 3వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి గా ప్రచారం


### వార్డు అభివృద్ధి కొరకు కుట్టు మిషన్ గుర్తుకు ఓటు వేయండి






జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం) : జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని రామన్న పల్లె మూడవ వార్డుకు చెందిన బోనగిరి జ్యోతి శ్రీని వాస్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిల్చని కుట్టు మిషన్ గుర్తుపై ఓటు వేయాలని వార్డు ప్రజలను అభ్యర్థిస్తున్నారు. విమర్శకుల నుండి కూడా ప్రశంసలు పొందుతున్న ఈ దంపతుల ప్రచారం పలువురిని ఆకట్టుకుంటుంది. అవినీతి లేని కుటుంబం సేవ చేయాలనే సంక ల్పంతో మూడో వార్డు లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిల్చొని కుట్టు మిషన్ గుర్తుపై ఓటు వేయాలని వారు చేస్తున్న ప్రచారానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా శుక్రవారం వారు నినాదంతో మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయాలని ఒక దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న మాకు ప్రజల నుండి సంపూర్ణ మద్దతు లభిస్తుం దని వారి ఆశీర్వాదంతో గెలిచి వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. మమ్మల్ని ప్రోత్సహించి మాకు సహకరిస్తున్న రామన్న పల్లె మూడో వార్డు ప్రజలకు రుణపడి ఉంటామని వారు గెలిపిస్తే వారి సేవకులుగా పనిచేస్తామని ఆ దంపతులకు తెలిపారు.

# 23వ వార్డులో మాజీ చైర్మన్ తక్కల్లపల్లి విస్తృత ప్రచారం




జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం) : జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు 23వ వార్డులో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. 23వ వార్డు టిఆర్ఎస్ బలపరిచిన రాజేశ్వరరావు సతీమణి రాధిక ఎన్నికల బరిలో ఉండగా రాజేశ్వరరావు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కలపల్లి రాధిక రాజేశ్వరరావు మాట్లాడుతూ, గతంలో మున్సిపల్ చైర్మన్ గా జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధి చేశానని ఈసారి 23 వ వార్డు కౌన్సిలర్ గా తన సతీమణి తక్కల్లతక్కల్లపల్లి రాధిక కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారని 23 వ వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించి ఓటు వేయాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. తమను గెలిపిస్తే 23వ వార్డు రూపురేఖలు మారుస్తానని ఒకసారి అవకాశం ఇచ్చి తన సతీమణిని గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా నాగుర్ల ప్రేమ్ సాయి ప్రచారం

### కాంగ్రెస్ పార్టీ గెలుపు... అభివృద్ధికి మలుపు

### 21వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా : ప్రేమ్ సాయి





జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం) : మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగూర్ల ప్రేమ్ సాయి శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలో గల మెయిన్ రోడ్డు పరిస్థితి దారుణంగా ఉందని తాను కౌన్సిలర్ గా గెలిస్తే వ్యాపారస్తులకు ఇబ్బందులు లేకుండా వార్డులను అభివృద్ధి చేస్తానని ప్రేమ్ సాయి విస్తృత ప్రచారం నిర్వహించారు. గతంలో పోటీ చేసినప్పుడు మీరు ఆశీర్వదించినప్పటికీ స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన మీకు అందుబాటులో ఉన్నానని ఈసారి కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందని తప్పకుండా చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి షాపును తిరుగుతూ అభ్యర్థించారు.

**ఉన్నతమైన కుటుంబం నుండి వచ్చాను**
**నిజాయితీగా నిస్వార్థంగా సేవ చేస్తా**

జమ్మికుంట పట్టణం అభివృద్ధి చెందిన పడి నుండి ఇక్కడి వస్త్ర ప్రపంచంలో సంచనవ సృష్టించిన నీలకంఠ బట్టల దుకాణం అందరికీ సుపరిచితమైన అని అలాంటి వ్యాపార కుటుంబంలో పుట్టి ఉన్నత విలువలతో పెరిగానని ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నిస్వార్థంగా నిజాయితీగా సేవ చేస్తానని ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రేమ్ సాయి ఓటర్లను అభ్యర్థించారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పై ఓటు వేసి మీ మద్దతు తెలిపాలని గెలిచిన వెంటనే మీ బిడ్డగా మీకు అండగా ఉంటూ సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రేమ్ సాయి నీలకంఠ షాపింగ్ మాల్ నిర్వాహకుడు వేణు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సింహం గుర్తు ప్రచారంతో ప్రత్యర్థులు బేజారు

### 23వ వార్డులో విపిఎస్ విస్తృత ప్రచారం




జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం) : ప్రధాన పార్టీల అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా సింహం గుర్తు పార్టీ అభ్యర్థులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి వెనిశెట్టి ప్రకాష్ (వీ పి ఎస్) తన కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా 23 వ వార్డు లో పోటీ చేస్తున్న నాకు సింహం గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. 23 వ వార్డు జనరల్ కు కేటాయించడం జరిగిందని స్థానికంగా నివాసం ఉంటున్న నాకు వార్డు సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ప్రజలు ఆలోచించి తమ అమూల్యమైన ఓటును సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కుల మతాలకు అతీతంగా అందరికీ అండగా ఉంటానని అర్థరాత్రి ఫోన్ చేసిన స్పందిస్తానని ప్రకాష్ ఓటర్లను కోరారు. ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# 42వ డివిజన్ కార్పొరేటర్‌గా మరొకసారి ఆశీర్వదించండి

### మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు




కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం) : రానున్న నగరపాలక సంస్థ ఎన్నికల లో 42వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్నాను, మరొక సారి ఆశీర్వదించి కార్పొరేటర్ గా గెలిపిం చాలని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సునీల్ రావు మాట్లాడారు. డివిజన్ ప్రజల ఆసి స్సులతో గతంలో గెలుపొందిన నేను మే యర్ ఎన్నిక అవ్వడం జరిగింది. ఈ అవకాశం తొ డివిజన్ స్మార్ట్ సిటీ నిధుల తో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసినాను. ఇప్పుడు మరొకసారి మీ ఆశీర్వాదం తో గెలిపిస్తే కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారం తో కేంద్రం నిధుల తెచ్చి మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ లో బీజేపీ మేయర్ పీఠం కైవసం చేసుకొంటుందని, పాలక వర్గం బీజేపీ తో నగరం మరింత అభివృద్ధి జరుగుతుందని, మునిసిపల్ ఎన్నికల లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ కొండగట్టు వేములవాడ

# ఆలయాల అభివృద్ధికి ఒక్క పైసైనా తెచ్చావా?

### హిందువుల ఓట్ల జపం తప్ప అభివృద్ధి ఏది...?

### కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ద్విగుణీకృత అభివృద్ధి

### జిల్లా కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### చొప్పదండి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం




కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం) : ఎన్నికలు రాగానే రాజకీయ పరిమితిలో విషయాలను వివరించుకోవడం సహజమని, ప్రజల ముందు వాస్తవాలను ఉంచడం ప్రజాస్వామ్యంలో భాగమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,తో కలిసి విలేకరుల సమావేశం లో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లకు తనను ఇంచార్జ్‌గా నియమించిన నేపథ్యంలో గత రెండు రోజులుగా స్థానికంగా పర్యటిస్తున్నానని, ఈ సందర్భంగా ప్రజలకు కొన్ని విషయాలను తెలియజేయడానికి మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత పదేళ్లలో కార్పొరేటర్లపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించి, తరువాత వారిని పార్టీలలో చేర్పించుకున్న ఘటనలను ప్రజలు మరిచిపోలేదన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పిన బీజేపీ నాయకులకు సూటిగా ప్రశ్నిస్తున్నామని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కార్పొరేషన్‌లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే నిజమైన ద్విగుణీకృత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్థానిక నాయకులు ఢిల్లీలో ఒక మాట, గల్లీలో మరో మాట మాట్లాడితే ప్రజలు నమ్మరని విమర్శించారు. మంత్రులుగా ఉన్నప్పుడు కరీంనగర్ నగరానికి ఏ అభివృద్ధి చేశారు అని ప్రశ్నించిన ఆయన, వారి అసమర్థ పాలన వల్ల నగరం అభివృద్ధిలో వెనుకబడిందని ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు. స్మార్ట్ సిటీ నిధుల్లో రాష్ట్రం తన వంతు వాటాను పన్నుల రూపంలో చెల్లిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికలు రాగానే కులాలు, మతాలు, దేవుళ్ల పేర్లతో ప్రజలను రెచ్చగొట్టడం తప్ప బీజేపీ చేసిన పని ఏమిటని ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ పాలనలో సామాన్యులు కనీస అవసరాలకే ఖర్చు చేయలేని పరిస్థితి వచ్చిందని విమర్శించారు. వరదల సమయంలో కేంద్ర ప్రభుత్వం అందించిన సహాయం ఏమిటో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. గతంలో అక్రమ అరెస్టులు జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ, నిరసన తెలిపిన మంద కృష్ణ మాదిగ గారిని అరెస్టు చేసిన ఘటనలను ప్రజలు మరిచిపోలేదన్నారు. పదేళ్లలో జరిగిన తప్పులను ప్రశ్నిస్తే రాద్ధాంతం చేయడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు సంపాదించి దొంగ యూట్యూబ్ ఛానళ్ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ విభజన చట్టంలో ఉన్న అంశాలపై పదేళ్లలో ఎందుకు ప్రశ్నించలేదని ప్రశ్నించారు. .కరీంనగర్ నగర అభివృద్ధి కోసం ఎం డంప్ యార్డ్‌ను సిటీ ఆవరణలో ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసి చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే యంత్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతంలో జరగని అనేక అభివృద్ధి పనులను కేవలం రెండేళ్లలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా కూడా ప్రస్తుత ప్రభుత్వం సవరణలు చేస్తూ మెరుగైన పాలన అందిస్తున్నదని, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తు న్నదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత సన్నబి య్యం, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు అమలులోకి వచ్చా యని, ముఖ్యంగా ప్రజలకు స్వేచ్ఛ లభించిందని తెలిపారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కేంద్రమంత్రి గా వ్యవహరిస్తున్న బండి సంజయ్ కొండగట్టు వేములవాడ ఆలయాల అభివృద్ధికి ఒక పైసైనా మంజూరు చేయించావా అని డిసిసి అధ్యక్షుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రశ్నించారు. నిధులు మంజూరు చేసే సత్తా లేదనీ, ఎన్నికల సందర్భంగా హిందూ జపం పేరిట ఓట్లు దండుకోవడం తప్ప అభివృద్ధి చేసింది లేదని మండిపడ్డారు. కరీంనగర్ అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకొచ్చావో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

గతంలో ప్రధాని నరేంద్ర మోడీ వేములవాడకు వచ్చి ఆలయ అభివృద్ధికి నయా పైసా కూడా మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. ప్రజలంతా భారతదేశంలోనే వేములవాడ దేవాలయం గొప్ప ఆలయంగా మారుతుందని ప్రజలంతా భావించారని పేర్కొన్నారు. కానీ ప్రధాని వచ్చి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. కరీంనగర్ కార్పొరేషన్ లో గత బీఆర్ఎస్ కార్పొరేటర్లు విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడ్డారని భూములను కబ్జాలు చేశారని ఆరోపించారు. కోట్లాది రూపాయలు స్మార్ట్ సిటీ పేరిట దండుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులము అందరం సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. కచ్చితంగా కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి జమ్మికుంట హుజురాబాద్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని మేడిపల్లి సత్యం ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశం లో ఎమ్మెల్సీ ఇంచార్జ్ ఉట్కూరు నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎం డి తాజ్, సిరాజు హుస్సేన్, వెన్న రాజ మల్లయ్య, కుంభాల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి

## కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 6 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ కోరారు. మునిసిపల్ ఎన్నికల పై శుక్రవారం అయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 7, 8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందని అందువలన ఎన్నికల విధులలో నియమితులైన ఉద్యోగులందరూ ఫామ్ -12 సమర్పించాలని కోరారు .ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల విషయమై మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు లేఖ ద్వారా తెలియజేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్పై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఓటరు చీటీల పంపిణీలో భాగంగా అన్ని మున్సిపాలిటీలలో 54% చీటీలను పంపిణీ చేయడం జరిగిందని ,రేపు సాయంత్రంలోగా 100% చీటీలు పంపిణీ చేయాలన్నారు. బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించుకుని సేఫ్ కస్టడీలో ఉంచాలని, బ్యాలెట్ పేపర్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటరు మార్క్డ్ కాపీని సిద్ధం చేసుకోవాలని, బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించుకోవాలని, ఏ పోలింగ్ కేంద్రానికి ఏ బ్యాలెట్ బాక్స్ ను పంపిస్తున్నది స్పష్టంగా మార్క్ చేయాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలను మరోసారి పరిశీలించాలని, ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ ,కౌంటింగ్ కు సంబంధించి జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ మెటీరియల్ పరిశీలన, సైలెన్స్ పీరియడ్ గురించి అన్ని రాజకీయ పార్టీలకు ,పోటీలో ఉన్న అభ్యర్థులకు విస్తృతంగా తెలియజేయాలని, మున్సిపల్ ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో ఒకే విధంగా ఉండేలా ఏర్పాటు చేయడం, వాటికి కేటాయించిన సిబ్బందికి శిక్షణ ఇవ్వడం పూర్తి చేయాలన్నారు.పోలింగ్ రోజున అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఏలాంటి పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. ఓటర్లు ఎన్నికల సంఘం గుర్తించిన 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని గుర్తింపుగా చూయించి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రతి 2 గంటలకు ఒకసారి ఓటింగ్ శాతం పంపించాలని ఆదేశించారు. ఈ నెల 13న నిర్వహించే ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ కేంద్రాలలో సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, కౌంటింగ్ కేంద్రాల వద్ద బారికేడింగ్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే మీడియా కేంద్రం ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో వినియోగించే టేబుల్లు, కౌంటింగ్ ఏజెంట్ల నియామకం వంటివి ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ, చండూర్ ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులున్నారు.

## ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని సంతకాల సేకరణ




**మిర్యాలగూడ ఫిబ్రవరి 6 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని సంతకాల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ప్రారంభించారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకమై బీసీల ఓట్లు బీసీలేవేసుకోవాలి. జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న దగ్గర బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జనరల్ స్థానాలంటే కేవలం అవేవో అగ్రకులాలకు రిజర్వేషన్లు అన్నట్టు ఫీల్ అవుతున్నారని జనరల్ స్థానాలు వారికి అగ్రిమెంటు అన్నట్టు అన్ని పార్టీలు కూడా ఆ విధంగానే ఆలోచిస్తున్నాయని బీసీలంతా ఐక్యమై మన యొక్క ఐక్యమత్యాన్ని చాటి జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పెద్ద ఎత్తున విజయం సాధించి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ బంటు కవిత ఎస్పీ నాయుడు చిత్రం ఉమ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగనాయక్ విజయలక్ష్మి శ్రీలత పార్వతి లవన్ కుమార్ వెంకటేష్ సందీప్ ఉష రేణుక గాయత్రి మౌనిక ప్రభంజన్ సందీప్ వసంత రాజు కుమారి శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ సహాయక కమిటీ ఏర్పాటు



**కోదాడ, ఫిబ్రవరి 6 (నినాదం):** అనంతగిరి మండలం మొగలాయికోట గ్రామంలో అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ,సహాయక నూతన కమిటీని గ్రామ సర్పంచ్ లింగా రామతారక సత్యనారాయణ రెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ గుగులోతు రజనీ మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల సమర్థవంతమైన నిర్వహణ,పారదర్శకత కోసం ప్రభుత్వం అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ,సహాయక కమిటీలను ఏర్పాటు చేస్తోందనీ అన్నారు. ఈ కమిటీలు పోషకాహారం, మౌలిక సదుపాయాలు, పిల్లల హాజరును పర్యవేక్షిస్తాయని,గర్భిణీ స్త్రీలు,బాలింతలు 0-6 సంవత్సరాల పిల్లలకు పోషకాహారం ఆరోగ్య పరీక్షలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏర్పుల ఝాన్సీ,స్కూల్ టీచర్లు వార్డు మెంబర్స్,గర్భిణీ బాలింతలు కిషోర బాలికలు మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,అంగన్వాడి టీచర్ కిన్నెర కల్పన,ఆశా కార్యకర్తలు ఆయా తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సంఘాలకు ఒకే వేదిక



**నూతనకల్,ఫిబ్రవరి 6(నినాదం):** మండల పరిధిలోని సోమ్లతండా గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి మంజూరైన రూ.10 లక్షలతో సంఘ బంధం భవన నిర్మాణ పనులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ జి.దీప శంకర్ భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.వారు మాట్లాడుతూ...ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో రానున్న రోజుల్లో గ్రామాల్లో మరింత అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు.గ్రామీణ మహిళ ఆర్థిక, సామాజిక సాధికారతే లక్ష్యంగా గ్రామస్థాయిలో మహిళ సంఘాలు బలోపేతానికి ఇది చరిత్రత్మక ముందడుగు అని మహిళలకు గౌరవం,భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు.ఈనాటి కార్యక్రమంలో ఉపసర్పంచ్ జ్యోతి,వార్డు సభ్యులు తేజ, బిచాలి,శారద,తార, మోహన్, పంచాయతి సెక్రటరీ వెంకన్న, అంగన్వాడి టీచర్ కమల,శంకర్, నాగులు, మౌలాల్, ప్రమీల,నీల, హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపును తనిఖీచేసిన ఏఓ



**మహాదేవపూర్ ఫిబ్రవరి 6, (నినాదం):** నకిలీ క్రిమిసంహారక మందులు విక్రయిస్తున్నారనే అనే ఆరోపణలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కేంద్రంలోని త్రిలోక్ష పెస్టిసైడ్స్ దుకాణాన్ని తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయ శాఖ ఏవో శ్రీజ ఒక ప్రకటనలో తెలిపారు. దుకాణంలోని స్టాక్ రిజిస్టర్ లు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు, బిల్లు బుక్కులను తనిఖీచేయగా అందులో నమోదు కాని కొన్ని పురుగు మందులు క్రయవిక్రయాలు చేస్తున్నందున 4,34 వేల విలువగల క్రిమిసంహారక మందులు తాత్కాలికంగా క్రయ విక్రయాలను నిలిపివేస్తూ తగు విచారణ జరిపిన తర్వాతనే క్రయవిక్రయాలను జరపాలని స్టాప్ సేల్ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ధర్మేందర్, రచన, షరత్ లు పాల్గొన్నారు.

## ఎంపీడీఓను సన్మానించిన స్నేహ సేవా ఫౌండేషన్



**కమలాపూర్ ఫిబ్రవరి 6 (నినాదం):** కమలాపూర్ మండల అభివృద్ధి అధికారి గుండె బాబును శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో కానిపర్తి గ్రామానికి చెందిన స్నేహ సేవా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి ఘనంగా సన్మానించారు. 2023 సంవత్సరం లో సర్పంచ్ ల కాలపరిమితి ముగియడంతో కానిపర్తి,శంబునిపల్లి, కమలాపూర్ గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా వ్యవరించిన ఎంపీడీఓ గుండె బాబు ను ప్రత్యేక అధికారిగా నియమించారు.రెండు సంవత్సరాలు ప్రత్యేక అధికారిగా తన విధి నిర్వహణలో క్రమశిక్షణతో నిజాయితీగా ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విధులను సక్రమంగా నిర్వర్తించారు. ఆయన సేవలను గుర్తించి స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి, మెమొంటో అందచేసమని తెలిపారు.ఈ కార్యక్రమంలోస్నేహ సేవా పౌండేషన్ స్పోర్ట్స్ సెక్రటరీ కన్నెబోయిన కిరణ్ ,డైరెక్టర్ జనగాని సాంబయ్య, కన్నెబోయిన రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచండి

### • మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను



**మహాదేవపూర్ ఫిబ్రవరి 6, (నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను లబ్ధిదారులకు తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేసుకుని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. 400 నుండి 600 ఫీట్లకు మధ్య ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. హౌసింగ్ ఏఈ సందీప్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చినటువంటి ఎకౌంటు ను ఈ కే వైసీ చేసుకోవాలని ఆధార్ కు లింకు ఉన్న అకౌంట్ కు మాత్రమే అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ తో పాటు వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శాంతికి నిదర్శనం సీతానగరం

### వీరయ్య సర్పంచ్



**కోదాడ, ఫిబ్రవరి 6 (నినాదం):** గ్రామంలో శాంతి భద్రతల దృశ్య గ్రామంలో పోలీస్ భరోసా కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా పోలీసులు అధికారులకు మునగాల మండలం సీతా నగరం గ్రామ సర్పంచ్ బాధవత్ వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. యువత క్రమశిక్షణ కలిగి,ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు.గ్రామంలో ఆకతాయిలు ఎవరైనా అల్లర్లు సృష్టించి,మహిళలు వేదిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.గ్రామంలోని యువత ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని కోరారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మునగాల పోలీసులు... పోలీస్ కళాబృందం వారిచే సాంస్కృతిక,పాటలతో గ్రామంలో అవగాహన కల్పించడం శుభపరిణామం అన్నారు. అనంతరం మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ కి గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పల్లపు సతీష్,మైసయ్య, ప్రశాంత్, వెంకటేశ్వర్లు, నాగరాజు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

### సర్పంచ్ గుగులోత్ నీలాబాయి శ్రీనివాస్



**కోదాడ, ఫిబ్రవరి 6 (నినాదం):** గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ,పోషకాహారంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో బొజ్జగూడెం తండా ఆంగనవాడీ కేంద్రంలో సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు గర్భిణీ మహిళలు పాల్గొని సంప్రదాయబద్ధంగా సీమంతం జరుపుకున్నారు.ఈ సందర్భంగా గర్భిణీలకు పౌష్టికాహారం ప్రాముఖ్యత,ప్రసవానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆంగనవాడీ సిబ్బంది వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోత్ నీలాబాయి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... తల్లి-బిడ్డ ఆరోగ్యం మెరుగుపడాలంటే సమతుల్య ఆహారం,క్రమమైన వైద్య పరీక్షలు అవసరమని తెలిపారు.కార్యక్రమంలో గర్భిణీలకు పండ్లు,పోషకాహార పదార్థాలు పంపిణీ చేసి,ఆశీర్వచనాలతో వారిని సత్కరించారు.ఈ సామూహిక సీమంతాల కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పింది.

## అంగన్వాడీ పిల్లలతో ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్



**మహాదేవపూర్ ఫిబ్రవరి 6, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంగన్వాడి సెంటర్ల పిల్లలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ కాళేశ్వరం లోని ముక్తి వనంలో కాసేపు సరదాగా గడిపారు. మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన అంగన్వాడి పిల్లలను ప్రకృతి సందర్శన కోసం ముక్తి వనానికి తీసుకెళ్లగా అనుకోకుండ పార్కులో సందర్శిస్తున్న పిల్లలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు రావడంతో వారికి పిల్లలు గ్రీటింగ్స్ చెప్పి పులకరించడంతో వారు కాసేపు పిల్లలతో సరదాగా గడిపారు. పిల్లలకు దీవెనలు అందించారు.

## ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

### • మద్దులపల్లి సర్పంచ్ సరిత



**మహాదేవపూర్ ఫిబ్రవరి 6, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గోదావరి తీరాన వెలసిన మల్లన్న దేవుని ఆలయానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ సరిత రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాల అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి వచ్చిన ఆమెకు వారు మల్లన్న ఆలయ నిర్మాణం కోసం నిధుల మంజూరి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె సానుకూలంగా స్పందించి దేవాదాయ శాఖ డీఈ రమేష్ కు ఆలయానికి సంబంధించిన వివరాలు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ



**కమలాపూర్ ఫిబ్రవరి 6 (నినాదం):** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, హుజురాబాద్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త గోలి శ్రీనివాస్ శుక్రవారం ఉచితంగా దుస్తులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ శ్రీనివాస్ దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నమ్మ, ఉపాధ్యాయులు వీరబ్రహ్మేంద్ర చారి, సుజాత లక్ష్మణ రెడ్డి, సంజీవరెడ్డి ,అబ్దుల్లా, అనిల్ కుమార్,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**కమలాపూర్ ఫిబ్రవరి 6 (నినాదం):** మండలంలోని మర్రిపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు, ఆదేగ్రామనికి చెందిన ఎరుకల అనిల్ అనే యువకుడు తన సోదరుడు పవన్ జన్మదినం సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం శుక్రవారం పరీక్ష ప్యాడ్లను అందించి ఉదారత చాటుకున్నాడు. తన అన్న క్షణికవేశంతో ఆత్మహత్య చేసుకొని తమ కుటుంబానికి తీరని సోకాన్ని మిగిల్చాడన్నారు.ఎవరు కూడా అలా అఘాయిత్యాలకు పాల్పడకుడదన్నారు. కుటుంబాలకు అండగా నిలబడేలా బాగా చదువుకొని ఉన్నతంగా నిలబడాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





### అంత్యపుష్కరాల కోసం 30 కోట్ల నిధులు

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశం

### దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

**మహాదేవపూర్ ఫిబ్రవరి 6,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వరం లో మే నెల మొదటి వారం వరకు సరస్వతి అంత్య పుష్కరాలకు చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కాళేశ్వరంలో దేవాలయం, సరస్వతి ఘాట్, కాళేశ్వరం వంతెన, ముక్తి వనం తదితర ప్రాంతాలను ఆమె పరిశీలించారు. అనంతరం దేవాలయ ఈఓ కార్యాలయంలో పిఆర్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాదాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాలు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 30 కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులు పూర్తికి నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. అంత్య పుష్కరాలకు మూడు నెలలు సమయం మాత్రమే ఉన్నందున ప్రాధాన్యత ను గమనించి పనులు పూర్తి చేయాలని అన్నారు. సరస్వతి ఆది పుష్కరాలకు 40 లక్షల మంది భక్తులు వచ్చారని, అంత్య పుష్కరాలకు దాదాపు 60 లక్షల మంది భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పనుల పురోగతి పై ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. కుదురుపల్లి - బీరసాగర్ రహదారి నిర్మాణానికి అంచనాలు ఇవ్వాలని తెలిపారు. సిరొంచం నుండి గోదావరి ఘాట్ వరకు తాత్కాలిక రహదారి, వాహన పార్కింగ్ ఏర్పాటు కు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. టెంట్ సిటీ, పార్కింగ్, సరస్వతి ఘాట్, గోదావరి ఘాట్ జనరేటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మ్యూజియం ఏర్పాటుకు ప్రతి పాదనలు తయారు చేయాలని సూచించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలని ఈఓ ను ఆదేశించారు. స్వామి దర్శనానికి భక్తులు రద్దీ లేకుండా క్యూ లైన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పనులు పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంచనా ప్రతిపాదనల్లో మార్పులు ఉంటే రెండు రోజుల్లో ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి సత్వరం పనులు ప్రారంభించాలని తెలిపారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, ధార్మిక సలహాదారుడు గోవింద హరి, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ శాఖ ఈఈ దుర్గా ప్రసాద్, పిఆర్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ సమాచార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు దేవాదాయశాఖ సంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

## సీఎంఆర్ లక్ష్యాన్ని నిర్మిత గడువులోగా పూర్తి చేయాలి

### • రెవెన్యూ కలెక్టర్ జె.శ్రీనివాస్



**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం):** 2024- 25 సంవత్సరానికి సంబంధించిన కష్టం మిల్లింగ్ రైస్ ( సి ఎం ఆర్) ఈనెల 28 లోగా చెల్లించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన తన చాంబర్లో 2024-25 సి ఎం ఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024-25కు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. 2025--26 రబీ సీజన్ దృష్ట్యా మిల్లర్లు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని, గన్ని బ్యాగులను కార్పొరేషన్ కు అప్పగించాలని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి టి.వెంకటేష్,పౌరసరఫరాల డిఎం .బి రామ్ పత్తి, నల్గొండ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ ,శ్రీనివాస్,భద్రాద్రి ఇంద్రారెడ్డి మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ గౌరు వెంకటేశ్వర్లు, బొగవెల్లి వెంకటరమణా చౌదరి , తదితరులు హాజరయ్యారు.

## గెలుపు దిశగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాచర్ల రాజు



### 29 వ వార్డులో ప్రచార జోరు..
### తగ్గని హుషారు
### పెరుగుతున్న మహిళల మద్దతు....
### అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం... రాజు

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 29వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి యువ నాయకుడు మాచర్ల రాజు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని గడప గడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. వార్డు అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్రంలో అధికారంలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం అని రాజు ఓటర్లకు అవగాహన కల్పించారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ప్రణవ్ బాబు సారధ్యంలో జమ్మికుంట పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా ప్రధాన రహదారిపై విస్తరించి ఉన్న 29వ వార్డు అభివృద్ధి విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతూ అభివృద్ధి చేస్తానని రాజు ఓటర్లకు హామీ ఇచ్చారు. శుక్రవారం ఉత్సాహంతో ప్రచారం చేస్తున్న రాజు నినాదంతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధికి చిరునామాని అలాంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఇక్కడ పోటీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

– జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం):

**ఆడబిడ్డల ఆశీస్సులు పుష్కలంగా లభిస్తున్నాయి..**

గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న తనకు 29వ వార్డు ఆడబిడ్డల ఆశీస్సులు పుష్కలంగా లభిస్తున్నాయని దగ్గరకు తీసుకొని ఆశీర్వదిస్తున్నారని రాజు తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డగులు సృష్టించిన వారి మనసులో నా స్థానం పదిలంగా ఉందని వారి ఆశీస్సులే నాకు శ్రీరామరక్ష అని రాజు తెలిపారు.

**ఒక్క అవకాశం ఇవ్వండి పార్టీలకు అతీతంగా సేవ చేస్తా..**

మొదటిసారి ఎన్నికల బరిలో నిలుచున్న తనకు కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పించి టికెట్ ఇచ్చిందని 29వ వార్డు ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే కౌన్సిలర్ గా గెలిచి మీ బిడ్డగా సేవలు అందిస్తానని అవినీతి లేకుండా అండగా నిలబడతానని మీకు ప్రమాణం చేస్తూ నా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నానని ఆశీర్వదించి గెలిపించాలని మాచర్ల రాజు ప్రచారం చేస్తున్నారు. రాజు చేస్తున్న వినూత్న ప్రచారంతో వార్డు ప్రజల నుండి అనుకూల స్పందనలు రావడంతో ప్రచారాన్ని మరింత హుషారుగా కొనసాగిస్తున్నారు.



**కూరగాయల మార్కెట్‌కు పూర్వ వైభవం తీసుకొస్తా..**

ఎంతోమంది చిరు వ్యాపారుల జీవనోపాధి అయిన కూరగాయల వ్యాపారం ఇక్కడ జరగకుండా గత పాలకులు ఇక్కడి



నుండి మార్కెట్ ను తరలించారని తను గెలిచిన వెంటనే ప్రణవ్ బాబు సహకారంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇక్కడ రిటైల్ కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తానని రాజు తెలిపారు. కూరగాయల మార్కెట్ ఏర్పాటు వల్ల ఇక్కడ వ్యాపారులకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుందని చెరువు వ్యాపారులకు చేతినిండా పని ఉంటుందని రాజు తెలిపారు. ఒక్క అవకాశం ఇచ్చి చెయ్యి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రచారం నిర్వహించగా స్థానికులు ఆయనకు మద్దతు తెలుపుతూ హామీ ఇవ్వడం కనిపించింది.

### 29వ వార్డులో జోరుగా
## గట్టు రాకేష్ ప్రచారం
### సింహం గుర్తుతో గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం



**జమ్మికుంట,ఫిబ్రవరి6 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 29వ వార్డులో కౌన్సిలర్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. నిజాయితీ, నిబద్ధత గల యువ నాయకుడిగా గుర్తింపు పొందిన గట్టు రాకేష్ ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ నుంచి సింహం గుర్తుపై పోటీ చేస్తున్నారు. ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతూ విశేష ఆదరణ పొందుతున్నారు.

ఈ సందర్భంగా గట్టు రాకేష్ మాట్లాడుతూ, కొన్ని అనివార్య కారణాల వల్ల బీజేపీ నుంచి కాకుండా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున సింహం గుర్తుపై పోటీ చేస్తున్నానని తెలిపారు. గత పాలకులు 29వ వార్డు అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని, ముఖ్యంగా నిరుపేద కుటుంబాల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రజల బిడ్డగా సేవ చేస్తానని, అవసరమైనప్పుడు అన్నం పిలిస్తే ముందుండి నిలబడతానని హామీ ఇచ్చారు. 29వ వార్డులోని పాత





కూరగాయల మార్కెట్ రోడ్డులో వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని, అవినీతి లేకుండా పారదర్శక పాలన అందిస్తానని తెలిపారు. ఈ వార్డులో పుట్టి పెరిగిన వ్యక్తిగా పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదని, నిస్వార్థ ప్రజాసేవే తన ఆశయమని రాకేష్ అన్నారు. ప్రచారంలో ప్రతి ఓటరును పలకరిస్తూ సింహం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. యువనాయకుడికి అవకాశం ఇవ్వాలన్న చర్చ వార్డులోవిస్తృతంగా సాగుతోందని, ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తానన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## ప్రచారంలో సిలువేరు జోరు
### స్వాతి రమేష్ ప్రచారంతో ప్రత్యర్థుల గుండెల్లో కలవరం
### 'వార్డు అభివృద్ధే నా ధ్యేయం




**జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో టీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి సిలువేరు స్వాతి రమేష్ విస్తృత ప్రచారం నిర్వ హిస్తూ ముందుకు సాగుతున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వం రావుతో కలిసి నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి లభిస్తున్న విశేష ఆదరణ ప్రత్యర్థుల్లో కలవరం రేపుతోంది. కౌన్సి లర్ ఎన్నికల నేపథ్యంలో గడపగడపకు తిరుగుతూ వార్డుప్రజలను కలిసి ఆశీ ర్వాదం తీసుకుంటూ ఓటువేయాలని స్వాతి రమేష్ అభ్యర్థిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాలను పట్టణ స్థాయిలో అమలు చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చినట్లు ఆమె తెలిపారు. పదవుల కోసం కాకుండా ప్రజలే ఊపిరిగా సేవ చేయాలనే సంకల్పంతో, వారు సమస్యలను తెలిసిన అభ్య ర్థిగా ప్రజల ముందుకు వచ్చానని పేర్కొ న్నారు.



రాజకీయ అనుభవం లేకున్నా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతు న్నానని, ప్రజలుతనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే అండదండలతో అభివృద్ధి...**

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అండదండలతో 24వ వార్డును అభివృద్ధిచేస్తానని స్వాతి రమేష్ తెలిపారు. వార్డులోని ప్రతి సమస్యను కుటుంబ సభ్యురాలిగా భావించి తక్షణ పరిష్కారం చూపడమే తన ధ్యేయమని చెప్పారు. తమ ఇంటిఆడబిడ్డగా ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె వార్డుప్రజలను కోరారు. ప్రజలు సైతం స్వాతిరమేష్‌కు అండగా నిలుస్తామని,భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పరిమళ మాణిక్యం,వరగంటి సదానందం, ఎలగందుల సమ్మయ్య, బూరుగుపల్లి కిరణ్, క్యాతం రవీందర్,జిల్లెల్ల ప్రసాద్, గాండ్ల ప్రసాద్, రాజు స్వామి తదితరులతో పాటు సుమారు 200మంది మహిళలు పాల్గొన్నారు.



## జోరుగా ఒగ్గు రమేష్ ప్రచారం
### గెలుపు దిశగా 28వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి



**జమ్మికుంట, ఫిబ్రవరి6 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఒగ్గు రమేష్ ప్రచారం జోరుగా కొనసాగుతోంది. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారానికి వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రజల ఆదరణతో గెలుపు బాటలో దూసుకెళ్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 28వ వార్డు అభివృద్ధికి నోచుకోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డు అభివృద్ధి కావాలంటే అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నమ్మి, పార్టీ అభ్యర్థి ఒగ్గు రమేష్‌కు ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారు. శుక్రవారం జరిగిన ప్రచారంలో ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ తమ మద్దతును వెల్లడించారు.

**28వ వార్డు ప్రజలు చైతన్యవంతులు...**

28వ వార్డు ప్రజలు చైతన్యవంతులని, నిజాయితీగా పని చేసే కౌన్సిలర్‌ను ఎన్నుకోవాలనే సంకల్పంతో ఉన్నారని రమేష్ తెలిపారు. ప్రచారంలో ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయని, ప్రజలు ఇచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

**అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం...**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని రమేష్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. తనను గెలిపిస్తే 28వ వార్డు రూపురేఖలను మార్చి అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.

**ఆదరిస్తున్న మహిళలు...అండగా నిలుస్తున్న అన్నదమ్ములు**

ప్రచారంలో ప్రతి ఇంటికి వెళ్లినప్పుడు మహిళలు కుటుంబ సభ్యుడిగా భావించి ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్నారని రమేష్ తెలిపారు. అలాగే వార్డులోని యువకులు, అన్నదమ్ములు అండగా ఉంటామని భరోసా ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సందీప్, నాయకులు దయాల సుధాకర్, అమ్మ వెంకటేష్, నవీన్‌తో పాటు సుమారు 200 మంది మహిళలు, యువకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.




## 60లో ఎవరి నోట విన్నా బీజేపీ గెలుపు మాట..
### డివిజన్‌లో మార్మోగుతున్న కమలం నినాదాలు..
### డివిజన్‌లో ప్రారంభమైన బీజేపీ కార్యాలయం



**రామగుండం, ఫిబ్రవరి 06 (నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 వ డివిజన్‌లో బీజేపీ ప్రచారం రోజురోజుకు ఊపందు కుంటోంది. బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి అరిగెల శ్రావణి -- శ్రావణ్ యాదవ్ జంట గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం సాగిస్తున్నారు. ఇంటింటి ప్రచారంతో ప్రజల మనసు గెలిచిన అభ్యర్థి డివిజన్‌లో ఇంటింటి ప్రచారం, కాలనీ సందర్శనలు, ప్రజల సమస్యలపై ప్రత్య క్షంగా చర్చలు జరుపుతూ శ్రావణి- శ్రావణ్ యాదవ్ ప్రజలకు చేరువవు తున్నారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. "బీజేపీ గెలుపే తథ్యం" నినాదాలతో మార్మోగిన డివిజన్‌డివిజన్ అంతటా "బీజేపీ గెలుపే తథ్యం" అనే నినాదాలు మార్మోగుతు న్నాయి. యువత, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొంటూ బీజేపీకి మద్దతు తెలుపుతున్నారు. కమలం గుర్తుకే తమ ఓటు అని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు.


భారీగా ప్రారంభమైన బీజేపీ డివిజన్ కార్యాలయం ఈ సందర్భంగా 60 వ డివిజన్ బీజేపీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, రామగుండం బీజేపీ ఎలక్షన్ ఇంచార్జ్ శశిధర్ సింగ్ (రాజస్థాన్ ఎమ్మెల్యే),ఎన్నికల కన్వీనర్ మెరుగు హనుమంతు గౌడ్, గోపగాని నవీన్ గౌడ్ హాజరై అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అభివృద్ధే లక్ష్యంగా బీజేపీ ముందడుగు డివిజన్ అభివృద్ధి, మౌలిక






సదుపాయాల కల్పన, పారిశుధ్యం, రోడ్లు, తాగునీరు వంటి సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని శ్రావణి-శ్రావణ్ యాదవ్ స్పష్టం చేశారు. 60 వ డివిజన్‌లో బీజేపీ గెలుపు దిశగా ప్రజల అడుగులు పడుతున్నాయనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### 56వ డివిజన్‌లో కమలం వైపే
## ప్రజల అడుగులు..!!
### బొడ్డుపల్లి శ్రావణి - రంజిత్ కుమార్ జోడికి వెల్లువెత్తుతున్న ప్రజల మద్దతు



**రామగుండం, ఫిబ్రవరి 06 (నినాదం):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్‌లో బీజేపీ ప్రచారం రోజురోజుకు మరింత ఊపందుకుంటోంది. బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి బొడ్డుపల్లి శ్రావణి - రంజిత్ కుమార్ చేపడుతున్న ప్రచార కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. ప్రతిరోజూ నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం, కాలనీల వారీగా సమావేశాలు, ప్రజల సమస్యలపై ప్రత్యక్ష చర్చలతో అభ్యర్థులు డివిజన్ ప్రజలకు మరింత చేరువవుతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు, ఈసారి మార్పు కావాలన్న ఆకాంక్షతో బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారు. డివిజన్‌లో ప్రధానంగా ఉన్న తాగునీటి సమస్య, రోడ్ల దుస్థితి, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి సమస్యలపై స్పష్టమైన అభివృద్ధి ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు అభ్యర్థులు తెలిపారు. గెలుపు సాధించిన వెంటనే అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపడతామని హామీ ఇచ్చారు. మహిళా సాధికారత, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇవ్వడమే తమ లక్ష్యమని బొడ్డుపల్లి శ్రావణి -- రంజిత్ కుమార్ స్పష్టం చేశారు. బీజేపీ పాలనలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, రామగుండం కార్పొరేషన్ ఎన్నికల ఇన్చార్జ్‌గా రాజస్థాన్ నుంచి వచ్చిన రాంజీ రావు, ఎన్నికల కన్వీనర్ మెరుగు హనుమంత్ గౌడ్, గోపగోని నవీన్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ప్రచారంలో పాల్గొంటున్న కార్యకర్తలు, స్థానిక నాయకులు, సీనియర్ బీజేపీ నేతలు ఈసారి 56 వ డివిజన్‌లో కమలం వికసించడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌లో భారీ మెజారిటీతో రంజిత్ కుమార్ గెలుస్తారని డివిజన్ ప్రజలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.





## సీఎం సభకు కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లు...
### హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టిసంకీర్త్ తెలిపారు. శుక్రవారం సీఎం సభకు సంబంధించి ఏర్పాటు చేస్తున్నహెలిపాడ్ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిపాడ్ పరిసర ప్రాంతాలభద్రత, వాహనాల పార్కింగ్ సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర వైద్యకేంద్రం ఏర్పాటు, అగ్నిమాపక చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలుసూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్నిఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి సీఎం సభకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనివారు పేర్కొన్నారు.



NINADAM CINEMA

### మైత్రీ మూవీ మేకర్స్‌తో
## నవీన్ పోలిశెట్టి చిత్రం



'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటించింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.

### అర్జున్ కూతురు హీరోయిన్‌గా
## సీతాపయనం

**ఈనెల 14న గ్రాండ్‌గా విడుదలకు సన్నాహాలు**



యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ వెండితెరకు కథానాయికగా పరిచయం అవుతుండటం విశేషం. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషించగా, అర్జున్ స్వయంగా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనున్నారు. అలాగే ఆయన మేనల్లుడు, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా కూడా ఈ మూవీలో స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నారు. ఈసినిమాను ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. 'సీతా పయనం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787